RNI.No. APTEL/2014/57702




Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 | సంచిక : 145 | గుంటూరు | సోమవారం, నవంబర్ 04, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

# నవంబరు 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- నెలాఖరుతో ముగియనున్న ఓటాన్ అకౌంట్
- పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నవంబరు 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా.. ఓటాన్ అకౌంట్‌తోనే నెట్టుకొస్తున్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుండగా.. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన రోజునే బడ్జెట్ ఉంటుంది. ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. అటు, కనీసం పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. బడ్జెట్‌తోపాటు ఇతర బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. ప్రభుత్వం ఏర్పడి 4 నెలలు దాటుతుండటంతో శీతాకాల సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఇక, నవంబర్ 6న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోన్న కూటమి ప్రభుత్వం.. దీపావళి రోజున ఉచిత సిలిండర్ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. బుధవారం జరగబోయే క్యాబినెట్‌లోనూ మరో హామీ అమలుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. మహిళలకు ఉచిత బస్సుకు సంబంధించి క్యాబినెట్ చర్చించే అవకాశం ఉందని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం అమలవుతుందని భావించినా.. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు లోతుగా అధ్యయనం చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని భావించారు. అందుకే ఈ పథకం అమలవుతోన్న కర్ణాటక, తెలంగాణలో అధికారులు అధ్యయనం చేసి నివేదికను సమర్పించారు. ఇక, అసెంబ్లీ సమావేశాలకు వస్తే కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. జూన్‌లో కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం కోసం.

. ఆ తర్వాత జులై చివరి వారంలో ఐదు రోజుల పాటు నిర్వహించారు. ఈ సమావేశంలోనే మూడు నెలల కాలపరిమితికి ఓటాన్ అకౌంట్ పద్దును ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# ఏపీకి మరో బంపరాఫర్

## లక్షా 40 వేల కోట్ల ప్రాజెక్టు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఏపీలో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటైన తర్వాత కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందుతున్న నేపథ్యంలో.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు కూడా ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే లక్షా 40 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు ఒకటి ఏపీకి రాబోతున్నట్లు తెలిసింది. ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ అయిన ఇండియా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో రూ. 1.4 లక్షల కోట్లతో 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా భావిస్తోంది. ఇక ఈ ప్రాజెక్టు అమలు దిశగా అడుగులు ముందుకు పడితే ఇటీవల కాలంలో ఏర్పాటు కానున్న అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది. ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 80 వేల కోట్ల పెట్టుబడితో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల బ్లాస్ట్ ఫర్నేస్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు. మొదటి దశ కోసం కంపెనీ 2,600 ఎకరాల భూమిని కోరినట్లు తెలిసింది. ప్రాజెక్టు రెండో దశలో రూ. 60,000 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులు పెంచుకుంటారు. ఇక ఇందుకోసం అదనంగా 2,000 ఎకరాల భూమిని సంస్థ యాజమాన్యం కోరింది. అయితే నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ పక్కనే దాదాపు 1,800 ఎకరాల భూమి అందుబాటులో ఉందని.. వాటిని పరిశీలించాలని ప్రభుత్వ వర్గాలు సూచించినట్లు తెలిసింది. మరోవైపు 2035 నాటికి 40 మిలియన్ మెట్రిక్ టన్నులకు తమ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా భావిస్తోంది. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్లాంట్ ఏర్పాటు కోసం సముద్ర తీర ప్రాంతాలను అన్వేషిస్తున్నట్లు సంస్థ యాజమాన్యం చెబుతోంది. ఇందుకోసం. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి, పోర్టు సౌకర్యాల లభ్యత వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు యాజమాన్య వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు జులైలో ఆర్సెలార్ మిట్టల్ సీఈవో ఆదిత్య మిట్టల్, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మధ్య జరిగిన జూమ్ కాల్‌లో ఈ స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటు దిశగా అంగీకారం కుదిరినట్లు ఎకనమిక్స్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది.

# ఆర్టీసీ బంపరాఫర్..

రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాస శోభ నెలకొంది. దేవాలయాలు శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. ప్రముఖ శైవక్షేత్రాలను సందర్శించేందుకు భక్తులు ఆసక్తి చూపిస్తున్నారు. కార్తీక మాసంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆ శివయ్యను దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందనేది భక్తుల విశ్వాసం. అందుకే ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయితే కార్తీక సోమవారాలకు ఈ మాసంలో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఆ రోజుల్లో ప్రముఖ శైవక్షేత్రాలను దర్శించుకునేందుకు, దీపారాధన చేసేందుకు భక్తులు పోటీపడుతుంటారు. ఈ నేపథ్యంలో కార్తీక మాసం సందర్భంగా ప్రయాణికులు ఏపీఎస్‌ఆర్టీసీ బంపర్ ఆఫర్ ఇచ్చింది. అయితే ఇది మొత్తం కాదండోయ్. కర్నూలు ఆర్టీసీ డిపో అధికారులు భక్తుల కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా పంచ శైవ క్షేత్ర దర్శనీ పేరుతో కర్నూలు ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రారంభించారు.

ఈ టూర్‌లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించవచ్చు. పంచ శైవక్షేత్ర దర్శని యాత్రలో భాగంగా యాగంటి, మహానంది, ఓంకారం, భోగేశ్వరం, కాల్వబుగ్గ పుణ్యక్షేత్రాలకు కర్నూలు ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఈ ప్రత్యేక టూర్ అందుబాటులో ఉంటుంది. నవంబర్ 4, 11, 18, 25వ తేదీల్లో ఈ టూర్ అందుబాటులో ఉంటుంది. ఉదయం ఆరు గంటలకు కర్నూలులో ప్రారంభమై.. రాత్రికల్లా తిరిగి కర్నూలు చేరుకుంటారు. అల్ట్రా డీలక్స్ బస్సులను ఇందుకోసం ఏర్పాటు చేయగా.


. పిల్లలకు రూ.400, పెద్దలకు రూ.650లను టికెట్ ధరలుగా నిర్ణయించారు. మరోవైపు కార్తీక మాసంలో ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భక్తులు పోటెత్తుతుంటారు.

తెలుగు రాష్ట్రాలతో పాటుగా కర్నాటక నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో కర్నూలు నుంచి శ్రీశైలానికి ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు కర్నూలు ఆర్టీసీ డిపో అధికారులు తెలిపారు. ఇక శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. తెల్లవారుజామునుంచే భక్తులు మల్లన్న దర్శనానికి బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా స్పర్శ దర్శనాలు అధికారులు రద్దుచేశారు. అలాగే ఈ నెల మొత్తం శ్రీశైలంలో వీఐపీ బ్రేక్ దర్శనాల్ను, గర్భాలయంలో అభిషేకాలను కూడా రద్దు చేశారు. అమ్మవారికి కుంకుమార్చన సేవను సైతం అధికారులు రద్దు చేశారు.

# జమ్మూకశ్మీర్‌లో బిజెపి శాసనసభాపక్ష నేతగా సునీల్ శర్మ ఎన్నిక

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ బిజెపి శాసనసభాపక్ష నేతగా మాజీ మంత్రి సునీల్ శర్మ ఆదివారం ఎన్నికయ్యారు. కిష్త్వార్ జిల్లాలోని పెద్దర్ నాగసేని ఎంఎల్‌ఏ అయిన ఆయన జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండేందుకు ఒప్పుకున్నారు. "సునీల్ శర్మ బిజెపి శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉంటారు" అని ఇక్కడ జరిగిన లెజిస్లేచర్ పార్టీ సమావేశం తర్వాత బిజెపి అధికార ప్రతినిధి తెలిపారు.

47 ఏళ్ల బిజెపి నాయకుడు జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో రెండోసారి ఎన్నికయ్యారు. కేంద్ర పాలిత ప్రాంతంలో 2022 డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత కొత్తగా సృష్టించబడిన నియోజకవర్గమైన పెద్దర్ నాగసేని నుండి శర్మ స్వల్ప తేడాతో గెలిచారు. శర్మ 2014 నుండి 2018 వరకు పిడిపి–బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. కాగా డిప్యూటీ స్పీకర్ పదవికి పార్టీ అభ్యర్థిగా నరేందర్ సింగ్ ఉంటారని అధికార ప్రతినిధి



తెలిపారు. అసెంబ్లీలో తన ప్రాధాన్యతలు ఏమిటని అడిగిన ప్రశ్నకు శర్మ%ా% "నేను ఇప్పుడే నియమితుడినయ్యాను. రేపు పోరు ప్రారంభమవుతుంది. శత్రువు ఎక్కడ దాక్కున్నాడో చూడాలి, దాని ప్రకారం మేము దాడి చేస్తాము" అని శర్మ వివరించారు.

# పీలోని ఆ మండలాలకు రిలీఫ్..!

## ఇన్‌పుట్ సబ్సిడీ, బ్యాంకు రుణాలు..




ఏపీ ప్రభుత్వం 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కరవు మండలాల జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఐదు జిల్లాల్లోని 54 మండలాలను కరవు ప్రభావిత మండలాలుగా ఏపీ రెవెన్యూశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని 54 మండలాలు కరవు మండలాలుగా ప్రకటించారు. అయితే ఈ మండలాల్లో 27 చోట్ల తీవ్ర కరవు.. మరో 27 మండలాల్లో మధ్యస్థ కరవు పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇక ఈ కరవు మండలాల్లో ప్రజలకు, రైతులకు సాంత్వన చేకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనిపై రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు జరుపుతున్నారు. మరోవైపు కరవు మండలాల్లో వర్షపాతం, సాగు విస్తీర్ణం, తేమ వంటి అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకోనున్నారు. కరవు మండలాల్లో కరవు సహాయక చర్యలు చేపట్టడం సహా రుణాల మంజూరు చర్యలు తీసుకోనున్నారు. ఈ మండలాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పెట్టబడి రాయితీ అందించనున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేసి, నివేదికలు సమర్పించనున్నారు. అలాగే పంటకోత ప్రయోగాల ద్వారా నష్టపోయిన రైతుల జాబితాను తయారు చేస్తారు. ఎంతమొత్తంలో రైతులకు పెట్టుబడి రాయితీ అందించాలనే దానిపై నివేదికలు సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ అందించనుంది. అలాగే కరవు మండలాల్లోని రైతుల రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. రైతులకు రాయితీపై విత్తనాల పంపిణీ, పశుగ్రాసం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి. అలాగే కరవు ప్రభావిత మండలాల్లో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనిదినాలు పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ మండలాల్లో అదనపు పనిదినాలు కల్పించే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. పనిదినాలను 150 రోజులకు పెంచే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. అలాగే భూగర్భ జలాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు కూడా తీసుకోనున్నారు. కరవు మండలాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటిస్తాయి. వీటి నివేదిక తర్వాత కేంద్రం కూడా ఆర్థిక సాయం ప్రకటించనుంది.

# వెంటనే అంతరిక్ష కేంద్రాన్ని ఖాళీ చేయాలి

## లేకపోతే వ్యోమగాముల ప్రాణాలకే ప్రమాదం

## హెచ్చరించిన బ్రిటన్ అంతరిక్ష నిపుణుడు

లండన్, నవంబర్ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రమాదం పొంచి ఉందా? పెరుగుతున్న లీక్‌తో వ్యోమగాముల ప్రాణాలు ప్రమాదంలో పడనున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోని లీక్‌ను గుర్తించడంలో, సరిచేయడంలో నాసా, రష్యా అంతరిక్ష సంస్థ రోస్కోమోస్ విఫలమవుతుండటం ఆందోళనకు దారి తీస్తున్నది. ఐఎస్ఎస్‌లో పెరుగుతున్న లీక్‌ను 'ప్రధాన భద్రతా ముప్పు'గా నాసా సైతం తాజాగా పేర్కొన్నది. మరోవైపు ఐఎస్ఎస్‌ను వెంటనే ఖాళీ చేయకపోతే ప్రాణాంతక విపత్తుకు దారి తీయొచ్చని బ్రిటన్‌కు చెందిన నిక్ పోప్ అనే అంతరిక్ష నిపుణుడు హెచ్చరించారు. నాసా వేచి చూసే ధోరణితో ముప్పు ముంచుకొస్తున్నదని, ఇది వ్యోమగాముల ప్రాణాలతో పాటు, నాసా ప్రతిష్ఠను సైతం అంతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

**అసలు సమస్యేంటి?**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని రష్యా జ్వెజ్డ సర్వీస్ మాడ్యూల్ ట్రాన్స్‌ఫర్ టన్నెల్‌లో 2019లో ఒక లీక్‌ను వ్యోమగాములు గుర్తించారు. దీనిని అంతరిక్ష సంస్థలు పలుమార్లు మరమ్మతు చేసినప్పటికీ లీక్ కొనసాగుతూనే ఉన్నది. ఇటీవల ఇది మరింత పెరిగింది. దీంతో మొదట రోజుకు 0.09 కేజీల గాలి లీక్ అయ్యేది. ఇది ఫిబ్రవరిలో 1.08 కిలోలకు పెరిగిందని, ఏప్రిల్ నాటికి 1.68 కిలోలకు పెరిగిందని నాసా ప్రకటించింది. లీకేజీ ఇలాగే కొనసాగితే అంతరిక్ష కేంద్రం వేగంగా ఒత్తిడిని, ఆక్సిజన్‌ను కోల్పోతుంది. లీకేజీ పెరుగుతున్న నేపథ్యంలో సెప్టెంబర్‌లో ఈ సమస్యను 'ప్రధాన భద్రతా ముప్పు'గా నాసా ప్రకటించింది. అవసరమైనప్పుడు మాత్రమే లీకేజీ ఉన్న మాడ్యూల్‌కు ప్రవేశమార్గాన్ని(హాచ్) తెరవాలని, మిగతా సమయాల్లో మూసివేయాలని రోస్కోమోస్‌తో నాసా ఒక ఒప్పందానికి వచ్చింది. హాచ్ తెరిచినప్పుడు ఐఎస్ఎస్‌లోని అమెరికా వైపు ఉండాలని వ్యోమగాములకు నాసా సూచించింది. తద్వారా ఏదైనా అత్యవసర స్థితి వస్తే వ్యోమనౌకలోకి త్వరగా చేరుకోవచ్చని చెప్పింది.

**వ్యోమగాములను ఎలా తెస్తుంది?**

ఐఎస్ఎస్‌కు కాలం చెల్లిన నేపథ్యంలో 2031 కల్లా డీకమిషన్ చేయాలని నాసా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. అయితే, నిపుణులు హెచ్చరిస్తున్నట్టుగా అత్యవసర పరిస్థితి వస్తే బోయింగ్ స్టార్‌లైనర్‌లో వెళ్లి చిక్కుకున్న ఇద్దరు సహా ఐఎస్ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాములను నాసా వెంటనే వెనక్కు తీసుకురావాల్సి వస్తుంది. ఇందుకోసం నాసా వద్ద ప్రణాళిక ఉంది. స్పేస్‌ఎక్స్ డ్రాగన్, రష్యాకు చెందిన సుయోజ్‌తో పాటు స్పేస్ కాప్సూల్స్ ద్వారా వ్యోమగాములను వెనక్కు తీసుకురావాలి. వీటిల్లో ఎమర్జెన్సీ సూట్లు కూడా ఉన్నాయి. అయితే, అంతరిక్ష శిథిలాలు తాకి ఈ కాప్సూల్స్ విఫలమయ్యే పరిస్థితులు వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేనట్టు నాసా అంగీకరించింది. ఇది వ్యోమగాముల ప్రాణాలకు ముప్పు తేవచ్చు. కాగా, నాసా మాత్రం మరికొన్నాళ్లు వ్యోమగాములను ఐఎస్ఎస్‌లోనే ఉంచనున్నట్టు స్పష్టం చేస్తున్నది.

# సంపాదకీయం

## సర్కారు 'సంతాన' నినాదాలు

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు, స్టాలిన్ ఇటీవల చేసిన తప్పుడు వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించాయి. ఇద్దరు పిల్లలతో సరిపెట్టుకోవాలన్న కుటుంబ సంక్షేమ పథకానికి సంబంధించి సుదీర్ఘకాల జాతీయ ఏకాభిప్రాయానికి వ్యతిరేకంగా ఇద్దరు ముఖ్యమంత్రులు వాస్తవానికి పెద్ద కుటుంబాలను, బహు సంతానాన్ని సమర్థిస్తున్నారు. చెన్నైలోని సామూహిక వివాహ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ 'మనకు 16 మంది పిల్లలు ఉండాలని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది' అని ప్రకటించడం చర్చనీయాంశం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ సంతానవంతులైతేనే అర్హులన్న నిబంధనతో చట్టం తీసుకు రావలసి ఉందని చంద్రబాబు బాహాటంగా సమర్థించడం కూడా వివాదమవుతోంది. చంద్రబాబు ప్రకటన తరువాతనే స్టాలిన్ కూడా అదే రీతిలో బహు సంతానానికి మద్దతు పలికారు. దేశంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు ఒకవైపు అవసరాలు తీర్చవలసి ఉండగా, మరోవైపు అభివృద్ధి లక్షాలను సాధించడానికి తులనాత్మకంగా వ్యవహరించవలసిన పరిస్థితుల్లో ఆయా ప్రకటనలు ప్రారంభంలో దారుణమైన, ఇబ్బందికరమైన వాతావరణంతోపాటు ప్రాంతీయ సంకుచిత మనస్తత్వానికి దర్పణం పట్టాయి. మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేటు టిఎఫ్ఆర్) ను తగ్గించడానికి కొన్ని రాష్ట్రాలు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు ప్రయత్నిస్తున్నాయి. ఆ రాష్ట్రాల్లో కోరుకున్న 2.1 స్థాయి కన్నా సంతాన రేటు ఎక్కువగానే ఉంది. ఆ రాష్ట్రాలు ప్రజారోగ్యం, విద్య, పోషకాహార స్థాయిల్లో తగిన వనరులను ఇంకా సమకూర్చుకోవలసి ఉంది. అప్పుడే సుస్థిర జనాభాకు తగిన సహాయం అందుతుంది.

ఇది ఈ ప్రకటనల వెనుక ఉన్న వాస్తవ ప్రేరణలకు మనలను తీసుకు వస్తుంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడానికి మూడు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. కేంద్ర అధికార విభజనలో కానీ, నిధుల కేటాయింపులో కానీ ఉత్తరాది రాష్ట్రాలకు, వాటి జనాభా ప్రకారం ఎక్కువ సింహభాగం దక్కడం మొదటి కారణం. జనాభా గణన తరువాత నియోజక వర్గాల పునర్విభజన జరిగితే పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సీట్లు లభించే అవకాశం ఏర్పడడం రెండో కారణం. వయోవృద్ధుల జనాభా విషయంలో ఉత్తరాది రాష్ట్రాల్లో అసమతుల్యత కనిపించడం మూడో కారణం. రాజకీయంగా ఆధిపత్యం కలిగిన ఉత్తరాది గురించి ఉన్న భయాలు వెంటాడుతున్నాయి. పార్లమెంట్‌లో ఉత్తరాది ప్రాతినిధ్యం బాగా ఉన్నప్పటికీ, గత 77 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాది కన్నా చాలా వేగంగా అభివృద్ధి చెందాయి.

ఈ విషయంలో దక్షిణాది పురోగతికి సంబంధించి ఉత్తరాది వలస కార్మికులకు దక్షిణాది రాష్ట్రాలు కృతజ్ఞతలు చెప్పాల్సి ఉంటుంది. వృద్ధ జనాభా పెరుగుతుండటంపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడానికి రూఢిగా సమాధానం చెప్పాలంటే ఎక్కువ మంది సంతానాన్ని పొందడంపై ఆధారపడి లేదు. ఉత్తరాది నుంచి వచ్చే వలస కార్మికులకు దక్షిణాది రాష్ట్రాలు వసతి కల్పించడం పైనే అసలు సమస్య ఆధారపడి ఉంది. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించే పనిలో 16 వ ఫైనాన్స్ కమిషన్ నిమగ్నమై ఉంది. దీని సిద్ధాంతం 2026 ఏప్రిల్ నుంచి అమలు లోకి రావచ్చు. ప్రస్తుత 15వ ఫైనాన్స్ కమిషన్ సూత్రం జనాభా పనితీరుకు సంబంధించి 12.5 శాతం వెయిటేజీ, జనాభా, ఏరియా విస్తీర్ణంపై చెరో 15 శాతం వంతున వెయిటేజీ, ఆదాయం తేడాల బట్టి 45% వెయిటేజీని పరిగణనలోకి తీసుకోవాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య పన్నుల నికర ఆదాయ పంపిణీ సరిగ్గా లేదన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్న సంగతి తెలిసిందే.

ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నుంచి దక్కుతున్నది కేవలం 2.5 శాతమే. అయినప్పటికీ జనాభా, ఏరియా, ఆదాయ వ్యత్యాసం ప్రాతిపదికన దక్షిణాది రాష్ట్రాలకు కోత విధించాలని కేంద్రం యోచిస్తోంది. ఇది వెనుకబడిన రాష్ట్రాలకు రాయితీ కానీ, ఆర్థిక నిర్వహణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలకు రివార్డు కానీ కాదు. 16వ ఫైనాన్స్ కమిషన్ ఈ అసమానతలను తక్షణం పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణ రాష్ట్రాల ఆందోళనలను కేంద్రం ఇప్పట్లో పరిష్కరిస్తుందన్న ఆశ కనిపించడం లేదు. అందుకనే 2026 నాటికి రాజ్యాంగ బద్ధంగా నిర్దేశించిన నియోజకవర్గ పునర్విభజన ప్రక్రియ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గిపోవడమే కాక, నిధుల కేటాయింపులో కూడా తేడాలు వచ్చే అవకాశం కలుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. ఇందులో విపరీత పరిణామాలకు దారి తీయకుండా నియంత్రించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

# దక్షిణ భారతాన విచిత్ర "జనాభా సంక్షోభం" రానుందా !


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఒక నాడు అధిక జనాభా ఓ ప్రధాన సమస్యగా భావించబడింది. "ఒక్కరు లేదా ఇద్దరు", "ఒక్కరు లేదా అసలే వద్దు(వన్ ఆర్ నన్)" అంటూ ప్రభుత్వ జనాభా నియంత్రణ నినాదాలు మిన్నంటేవి. నాడు సంతానోత్పత్తి అధికంగా నమోదు అయ్యేది. నాడు ఒకే జంట అరడజనుకు పైగా పిల్లల్ని కనేవారు. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతూ జనాభా పెరుగుదల రేటు పడిపోతున్నది. భారత్‌లో కూడా సంతానోత్పత్తి రేటు కొంత తగ్గింది. డిజిటల్ యువతలో పెళ్లి లేదా సంతానం వద్దనుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పిల్లల్ని కనడం, సపర్యలు చేయడం, చదివించడం లాంటివి అతి పెద్ద ప్రతిబంధకాలుగా భావించబడుతున్నాయి. ఉత్తర భారతంతో పోల్చి చూస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు బాగా తగ్గడం, కుటుంబ నియంత్రణ ఇంటింటి నినాదం కావడం, ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలకు పరిమితం కావడంతో సంతానోత్పత్తి రేటు గణనీయంగా పడిపోతున్నది.

విచిత్ర "జనాభా సంక్షోభం"లో దక్షిణ భారతం:

దక్షిణ భారతాన ప్రత్యేక జనాభా సంక్షోభంతో ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలు ఉత్పన్న కానున్నాయి. ఈ విచిత్ర సంక్షోభంతో దక్షిణాది రాష్ట్రాలకు "డిలిమిటేషన్" కారణంగా పౌర జనాభా తగ్గడం, రాజకీయంగా ఈ రాష్ట్రాలకు ప్రాధాన్యం తగ్గడం, అధిక జనాభా నమోదు అవుతున్న ఉత్తరాది రాష్ట్రాలకు ప్రభుత్వ నిధులు, అధిక ఎంపీ/ఎంఎల్ఏ సీట్లు పెరగడం జరుగబోతున్నది. ఈ విషయాలను గమనిస్తూ నారా చంద్రబాబు నాయుడు, ఎం కె స్టాలిన్‌లు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్ని కనాలంటూ ప్రకటనలు చేసే స్థాయికి చేరడం గమనించాలి. దక్షిణ భారతంలో ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన పరిస్థితుల్లో ఉన్నారు. ఇక్కడ బాలికలు/మహిళల్లో విద్య పెరగడం, గర్భనిరోధక మార్గాలు పెరగడం, లింగ సమానత్వం, సంతానోత్పత్తిలో యువతులకు స్వేచ్ఛ పెరగడంతో జనాభా పెరుగుదల పడిపోవడం ఫలితంగా ఈ రాష్ట్రాలకు కొన్ని కొత్త చిక్కులు రానున్నాయి. ఈ సమస్యకు స్పందిస్తూ నేటి రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు, మీడియా కామెంటేటర్లు మరో వినూత్న "జనాభా సంక్షోభం లేదా డెమోగ్రాఫిక్ క్రైసిస్" రానుందని విశ్లేషిస్తున్నారు. రానున్న జనాభా సంక్షోభంతో ఆర్థికాభివృద్ధి, వృద్ధులపై వైద్య ఆరోగ్య ఖర్చులు పెరగడం లాంటి ప్రమాదకర పరిణామాలు రావచ్చని హెచ్చరిస్తున్నారు.

రెండు లేదా అంత కన్న ఎక్కువ పిల్లల్ని కనాలా !

ఇప్పటికే భూగోళ పర్యావరణ ఆరోగ్యంపై దెబ్బ మీద దెబ్బ పడుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులు, జీవవైవిధ్య సమస్య, అంతరించిపోతున్న జీవజాతులు, సహజ వనరుల కొరత, పోషకాహార అభద్రత, పేదరికం లాంటి తీవ్ర సమస్యలు భూగ్రహాన్ని, సమస్త జీవకోటి మునుగడను ప్రభావితం చేస్తున్నాయి. ఇద్దరి కన్న ఎక్కువ పిల్లల్ని కన్న దంపతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి రోజులు వస్తున్నాయని చంద్రబాబు నాయుడు పేర్కొనడం గమనించదగిన అంశంగా భావించాలి. 5,000 ఏండ్ల క్రితం ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ నాటి పాలకులు ప్రజలను ప్రోత్సహించే వారని, అలాంటి విచిత్ర పరిస్థితులు దక్షిణాదిన వచ్చాయని రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. ఉత్తర భారతాన మహిళలకు స్వేచ్ఛ లేకపోవడం, అవిద్య, లింగ అసమానతలు, కడు పేదరికం లాంటి సమస్యలతో సంతానోత్పత్తి రేటు పెరగడం జరుగుతున్నది. అత్యధిక జనాభా కలిగిన భారతంలో దక్షిణాదిన జనాభా పెరగాలంటూ ఇక్కడి రాజకీయ నాయకులు ఏకరువు పెట్టడం కొంత విస్మయానికి గురి చేస్తున్నది.

రాజకీయాలకే అధిక జనాభా కావాలా !

పేదరిక భారతంలో పుట్టిన పిల్లలకు ఆరోగ్యకర పర్యావరణం, పోషకాహారం, ఉన్నత విద్యావకాశాలు, భద్రత, శారీరక మానసిక ఆరోగ్యం, లింగ సమానత లాంటి కనీస హక్కులు కల్పించే స్థాయిలో దేశం ఉండాలి. యూనిసెఫ్ ప్రకటించినట్లు అధిక జనాభాతో పెరుగుతున్న భూతాపం, ప్రతికూల వాతావరణ మార్పులు, విపత్తులు, కరువు కాటకాలు, అకాల వర్ష వడగండ్లు, ఆకలి చావులతో పాటు జీవనోపాధి సమస్యలు ఉత్పన్న అవుతాయని మరువరాదు. నేటి పిల్లలు రేపటి కుటుంబాలను, వృద్ధులను, వారి సంతానాన్ని పెంచి పోషించే స్థాయికి ఎదిగే అవకాశాలు కల్పించాలి. ఈ స్థాయికి నేటి పిల్లలు, రేపటి యువత చేరడానికి ఆర్థిక వనరులు, ప్రజలకు కనీస నివాసయోగ్య సదుపాయాలు ఉన్నాయా ? ఇలాంటి వినూత్నమైన జనాభా సంక్షోభాలు ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉన్నాయి. నేటి మహిళాలోకం పిల్లల్ని అధికంగా కంటేనే రేపటి తరంలో కార్మికులు, శ్రామికులు, కర్షకులు, విద్యావంతులు, ఉద్యోగులు, వినియోగదారులు, పన్ను చెల్లింపుదారులు, సైనికులు, రాజకీయ నాయకులు, పార్టీలకు కార్యకర్తలు, ఓటర్లు లాంటి వర్గాలు కనిపిస్తాయని నేటి రాజకీయ నాయకులు పేర్కొనడం చూస్తున్నాం, విస్తుపోతున్నాం. లింగ సమానత్వ సాధన, మహిళలకు ఉన్నత విద్యావకాశాలు, మాతాశిశు ఆరోగ్యం, నివాసయోగ్య ధరణి, సామాజిక భద్రత లాంటివి కల్పించగలిగితేనే నేటి జనాభా పెరుగుదలకు అర్థం ఉంటుందని గమనించాలి. రేపటి జనాభాకు నేటి నుంచే సంరక్షణ మార్గాలను వెతకాలి. పెరుగుతున్న జనాభాను దేశానికి ఓ నైపుణ్య ఆస్తిగా మార్చాలి. రేపటి తరం దేశానికి బరువు కాకుండా భాధ్యతగల పౌరులుగా ఎదగాలి, దేశ శ్రేయస్సుకు చిరునామాగా నిలవాలి.

# భారత సాయుధ తిరుగుబాటు పితామహుడు ఫడ్కే

వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే... దేశంలో చాలా మందికి తెలియని, విని ఉండని పేరు. ఆ త్యాగ ధనుని గురించి చరిత్ర పుస్తకాలలో కూడా ఎక్కడా కనిపించదు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు బీజం వేసిన వ్యక్తి ఆయనే అని, తొలి దేశద్రోహం కేసు నమోదు కాబడింది ఆ ఉద్యమ కారుని మీదే అన్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఆంగ్లేయుల దురాగతాలను ఎదిరించి, శ్వేత జాతీయులపై తుపాకీ ఎక్కుబెట్టిన వీరుడు. బల ప్రయోగం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వేయాలని తీర్మానించి, అమలులో ప్రాణాలు అర్పించిన వీర యోధు డు. శక్తివంత మైన బ్రిటిష్ సామ్రా జ్యాన్ని ఒంటిచేత్తో ఎదిరించి, సాయుధ తిరుగు బాటును రేకెత్తిం చి, భారత్‌లో బ్రిటిష్ అధికారాన్ని నాశనం చేసి హిందూ రాజ్యాన్ని పునః స్థాపిస్తానని ప్రతిజ్ఞ చేసిన మేరు నగ ధీరుడు. 1879 అక్టోబర్ 22న ఆంగ్ల ప్రభుత్వం మొదటి రాజద్రోహ నేరం మోపబడింది ఈ వీరుడి పైనే కావడం గమనార్హం. వాసుదేవ బల్వంత ఫడ్కే (4 నవం బర్ 1845 17 ఫిబ్రవరి 1883) బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు. ఫడ్కే 1845 నవంబర్ 4న ప్రస్తుతం మహారాష్ట్ర లోని రాయ్‌గఢ్ జిల్లాలో ఉన్న పన్వెల్ తాలూకాలోని షిర్ధోన్ గ్రామంలో మరాఠీ చిత్పవన్ బ్రాహ్మణ రైతుకుటుంబంలో కుటుంబంలో జన్మించిన వాసుదేవ్, ప్రాథమిక విద్య తన గ్రామమైన షిర్ధోన్ లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యకు పూనాకు వెళ్ళగా ఆంగ్లేయులకు వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడు తున్నాడని 9 వ తరగతి లో బడి నుండి బయటకు పంపారు. పుణే నగరం చేరుకుని మిలటరీ అక్కౌంట్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా 15 సంవత్సరాల పాటు పని చేశాడు. సొంత గడ్డపై వ్యవసాయం చేస్తూ, రైతులపై అధిక పన్నులు విధిస్తున్న ఆంగ్లేయు లకు ఎదురు తిరిగాడు. వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యం పొందే లక్ష్యంతో కోలి, బిల్లు, దంగర్ ఆదిగా సుమారు 300 మంది ఆదివాసీ యువకుల సహాయంతో 'రామోషి' అనే విప్లవ తిరుగుబాటు బృందాన్ని రూపొందించి, వారికి



యుద్ధ విద్యలపై శిక్షణ నిర్వహిం చాడు. వాసుదేవ్ మొదట ప్రభుత్వ ఖజానాలపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అలా కొల్లగొట్టిన డబ్బును రైతులకు, ఆదివాసీలకు పంచే వాడు. ఆయుధాలు సమకూర్చు కొనేవాడు. బ్రిటీష్ సైనికులపై హఠాత్తుగా జరిపిన గెరిల్లా దాడుల వల్ల ఏకంగా పుణె నగరం పైనే ఫడ్కే పట్టు సాధించి, పూనాలో బలవంతు డైన తిరుగుబాటు నాయకుడైనాడు. దానితో ఆంగ్లే యులు పెద్దసైన్యం పంపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకకాలంలో అనేక దాడులను నిర్వహించడానికి వాసుదేవ బల్వంత ఫడ్కే ప్రణాళికలు రచించినా పరిమిత విజయాన్నే అందించాయి. ఒకసారి ఘనూరు గ్రామంలో సైన్యంతో నేరుగా తలప డ్డాడు. వాసుదేవ్ ను పట్టుకుంటే బ్రిటిష్ ప్రభుత్వం బహుమానం ప్రకటిస్తే... బొంబాయి గవర్నర్‌ను పట్టుకున్నందుకు ఫడ్కే ఎదురు బహుమానం ప్రకటించాడు. ప్రతి యూరోపియన్‌ని చంపినందుకు బహుమతిని ప్రకటించాడు. కొన్ని రోజులు పూనాను వదిలి హైదరాబాద్ కు వచ్చాడు. అప్పుడు హైదరాబాద్ పై రోహిల్లాల తిరుగు బాటు జరుగుతున్నది. వాసుదేవ్ వారితో జత కట్టి నిజాంపై తిరుగుబాటు చేసాడు. రోహిల్లా లతో పాటు అరబ్బులు కూడా ఆయనతో చేతులు కలపారు. కాని ఆంగ్లేయుల గూఢ చారులు వాసుదేవ్ ఆచూకీ తెలుసు కున్నారు. బ్రిటిష్ మేజర్ హెన్రీ విలియం డేనియల్, హైదరాబాద్ నిజాం పోలీసు కమిషనర్ అబ్దుల్ హక్ తదతరులు అవిశ్రాంతంగా ఆయన అచూకి కోసం వెతికారు. 20 జూలై 1879న పండార్‌పూర్ వెళ్తున్న ప్పుడు కలడ్గి జిల్లాలో జరిగిన తీవ్రమైన పోరాటంలో వాసుదేవ్ ను ఒక దేవాలయంలో బంధించారు. ఫడ్కేని విచారణ నిమిత్తం పూణేకు తీసుకెళ్లారు. సర్వజనిక్ కాకా అని పిలువబడే గణేష్ వాసుదేవ్ జోషి ఆయన కేసును వాదించాడు. ఫడ్కేకి జీవిత ఖైదు విధించారు. ఆయన భారత్‌లో ఉంటే ప్రమాద కరమని గ్రహించి, జీవితాంతం ఏడెన్‌లోని జైలుకు తరలించారు. అతనికి సంకెళ్లు వేసి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. అక్కడ 13 ఫిబ్రవరి 1883న జైలు నుండి అతను తప్పించుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి స్వాధీనం చేసు కున్నారు బ్రిటీష్ పోలీసులు. అప్పటి నుంచి నిరహార దీక్ష చేస్తూ 17 ఫిబ్రవరి 1883న వాసుదేవ బల్వంత ఫడ్కే తుది శ్వాస విడిచాడు.ఫడ్కే భారత సాయుధ తిరుగు బాటు పితామహుడిగా పేరు పొందాడు. స్వతంత్ర ఉద్యమంలో సహ సభ్యులకు స్ఫూర్తిని అందించాడు. ఈ సమయంలో ఆయన కార్య కలాపాలను బంకిం చంద్ర చటో పాధ్యాయ్ రచించిన దేశభక్తి నవల ఆనంద్ మఠ్ లో పొందు పరిచారు. కానీ అప్పటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దీన్ని ఆమోదించ లేదు. అందుకని ఈ అంశాలు తొలగించి పుస్తకాన్ని కుదించి ముద్రించా ల్సి వచ్చింది. 1984 లో, భారతీయ పోస్టల్ సర్వీస్ ఫడ్కే గౌరవార్థం 50 పైసల స్టాంపును విడుదల చేసింది. ఆయన గౌరవార్థం దక్షిణ ముంబై లోని మెట్రో సినిమా సమీపంలో ఒక చౌక్ పేరు పెట్టారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# హనుమ పాత్రలో సజీవుడు జనార్ధన్ రావు



అర్జా జనార్ధనరావు (డిసెంబర్ 21, 1926 - నవంబర్ 4, 2007) ప్రసిద్ధ తెలుగు నాటక, సినిమా నటుడు. ఆయన ఎక్కువగా పౌరాణిక చిత్రాలలో హనుమంతుడు వేషంతో మంచిపేరు సంపాదించుకున్నాడు. హనుమ అనగానే గుర్తువచ్చే విధంగా ఆయన నటన ఉండేది.అర్జా జనార్ధన రావు1926 డిసెంబరు 21నకాకినాడలో జన్మించాడు. స్వస్థలం కాకినాడలోనే బి.ఎ., బి.ఎస్.సి చదువుకున్నాడు. చదువుకొనే సమయంలోనే ఆయనకు నాటక రంగంలో కొంత అనుభవం కలిగింది. ఆయనకు చిన్నతనం నుండి ఆటలమీద, కసరత్తులు చేయడం మీద ఉత్సాహం ఉండేది. ఆ ఉత్సాహమే ఆయనను మిస్టర్ ఆసియా, మిస్టర్ హెర్క్యులస్ (1954), మిస్టర్ ఇండియా (1955)గా ఎన్నిక చేసింది. ఇతడు శబ్దగ్రహణ శాఖలో డిప్లొమా చదివి కొన్నాళ్ళు శ్యామలా స్టుడియోలో రికార్డిస్ట్‌గా పనిచేశాడు.

లవకుశ (1963)బీ శ్రీకృష్ణావతారం (1967)బీ వీరాంజనేయ (1968)బీ శ్రీ రామాంజనేయ యుద్ధం (1974)బీముత్యాల ముగ్గు (1975)బీశంకరాభరణం (1979)బీ త్యాగయ్య (1981)బీ శ్రీ ఆంజనేయ చరిత్ర (1981)బీ దేవాంతకుడు (1984)బీ తదితర చిత్రాలలో జనార్ధన్ రావు విభిన్న పాత్రలు పోషించారు. 2007 నవంబరు 4 (వయసు 80)న ఆయన మరణించాడు. డిటెక్టివ్ నవలా రచయిత విశ్వప్రసాద్ కథ, మాటలు సమకూర్చిన, 1969 జూలై 25న సినిమా విడుదలైన, కృష్ణ, గుమ్మడి, ఎస్వీ రంగారావు, వాణిశ్రీ లు ప్రధాన పాత్రధారులుగా ఉన్న జగత్ కిలాడీలు' చిత్రంలో జనార్ధన్ రావు భిన్నమైన పాత్రలో నటించాడు. ఈ సందర్భంగా రామాంజనేయ యుద్ధం చిత్రంలో ఒక పాటను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

జనార్ధన్ రావు

... ఆంజనేయ పాత్రలో లీనమై నటించగా, ఆ సన్నివేశంలో, ఆయన హావభా వాలు నాటి సినిమా ప్రియులు ఎన్నటికీ మరచి పోలేనివి. 1975లో పొట్లూరి వెంకట నారాయణ, ఎన్.ఎస్.మూర్తి కలిసి శ్రీరామాంజనేయ యుద్ధం పేరుతో కలర్ సినిమా నిర్మించారు. బాపు దర్శకత్వం వహించిన సినిమాకు ముళ్లపూడి వెంకటరమణ మాటలు రాయకుండా ఉన్న అరుదైన సినిమా శ్రీ రామాంజనేయ యుద్ధం. బాపు-ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వచ్చిన తొలి సినిమా శ్రీరామాంజనేయ యుద్ధం. గతంలో గబ్బిట వెంకటరావు రాసిన పద్యనాటకం లోని పద్యాలను యధాతథంగా వాడడంతో సంభాషణలు కూడా అతని చేత రాయించారు. ఎన్టీఆర్ రాముడిగా, అర్జా జనార్ధనరావు ఆంజనేయుడుగా, బి.సరోజదేవి సీతగా, ధూళిపాళ్ల యయాతిగా నటించిన ఈ చిత్రానికి కె.వి.మహదేవన్ సంగీతం సమకూర్చారు. ఇందులో ఆంజనేయుడు ఆలపించే రెండు ఆర్ద్రమైన పాటలను వినూత్నంగా ఉంటుందని రఘురామయ్య చేత పాడించారు. వాటిలో మొదటిది 'రామ నీలమేఘ శ్యామా కోదండరామా' కాగా, రెండవది 'శరణు శరణయా జానకిరామా, కరుణ జూపవా మారుతిపై సాకేత సార్వభౌమా' అనే పాట. ఈ రెండవ పాటకు కె.వి. మహ దేవన్ ఒక హిందీ పాట బాణీని అనుకరించడం వింతగా చెప్పుకున్నారు. అందుకు కారణం...మహదేవన్ ఎప్పుడూ ముందుగా ఇచ్చే బాణీకి పాట స్వరపరచ లేదు. కవి రాసిన ఎటువంటి పాటకైనా అద్భుతంగా బాణీలు కట్టటం మహదేవన్ నైజం. తద్భిన్నంగా 'సాకేత సార్వభౌమా' పాటకు మహదేవన్ అనుకరించిన హిందీ పాట 1964లో రాజశ్రీ ప్రొడక్షన్స్ నిర్మాత తారాచంద్ బరజాత్యా సత్యన్‌బోస్ దర్శకత్వంలో నిర్మించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం 'దోస్తీ'లో మహమ్మద్ రఫీ పాడిన 'చాహూంగా మై తుఝే సాంఝ్ సవేరే...ఫిర్ భి కభీ అబ్ నామ్ కో తేరే ఆవాజ్ మై న దూంగా' మహదేవన్ అనుకరించడాన్ని విశేషంగా చెప్పుకుంటారు.

# అసమాన మేధావి....శకుంతలా దేవి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసి ద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి.శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావ ధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు.బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించ బడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్య లను పరిష్కరించడంలో నిపుణు రాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యా లయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు.శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వర లోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది.1977 లో ది వరల్డ్ ఆఫ్ హోమో సెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వే షించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు.మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సము చితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు.శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు.1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు.

1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు.

1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18,947,668,177,995,426,462,773,730...సమాధానం ఇచ్చారు.ఆలా గిన్నిస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది.

ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వ విద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు.గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజ గణితం వంటివాటిని చెబుతారు. ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవిశ్రాంతంగా కృషి గణిత శాస్త్రం లో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.

# మృతుని కుటుంబానికి 26 వేల ఆర్థిక సహాయం



శాయంపేట 3 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన తాళ్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఆదివారం మృతుని ఇంటి వద్దకు వెళ్లి తన కుటుంబ సభ్యులను పరామర్శించి 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన పగడ సానుభూతి తెలియజేశారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి,మోరే రాజయ్య, మోర శ్రీను, కూరాకుల రాజు, బుగులు రవి, గాదం సదయ్య, పోలపల్లి అశోక్, వైద్యుల వెంకట్ రెడ్డి, మూలగుండ్ల సందీప్ రెడ్డి, గంగాడు సుధాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కోసరి కట్టన్న,పిట్టల సంజీవయ్య, ఎలమంచి జయపాల్ రెడ్డి, మోర నరేష్, భూక్య శ్రీనివాస్, బల్ల రమేష అల్లే కొమురయ్య, బొడిగ కుమారస్వామి,డాక్టర్ సమ్మయ్య, బోయిన పైడి బత్తిని కుమారస్వామి భయగాని రాజు, దూలం చిన్ని ,మాదారపు అభిలాష్ మాదారపు చిరంజీవి కురాకుల సంతోష్ భయగానికి సాంబయ్య ఎలమంచి ఇంద్రారెడ్డి బోనపల్లి చిన్న రాజరెడ్డి మూలగుండ్ల రాజిరెడ్డి మెతుకు సాంబ రెడ్డి మెతుకు ఆదిరెడ్డి కోసరి సమ్మయ్య లోకల్ బోయిన రాజు సామంతుల సురేష్ %తీ%గోగుల రాజిరెడ్డి మాదారం సారయ్య మాదారపు పంగ రాజయ్య శ్రీను మషిక భద్రయ్య తిక్క రమేష రాజయ్య ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి.
## ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి.
## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య.

ఖానాపురం నవంబర్ 3 వుదయం ప్రతినిధి.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి



సమావేశం ఏర్పాటు చేసి మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు రైతులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలలో భాగంగా రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలని పతి పంటను సిసిఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రుణమాఫీ కానీ రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని వృద్ధులకు వికలాంగులకు ఆసరా పెన్షన్ పెంచి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రెడ్డి నాగార్జున్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు ఎస్కే మౌలానా, ఎస్కే మస్తాన్, జాటోత్ బాలునాయక్, గుడిపూడి నాగేశ్వర్ రావు, గూగులోతు బాలునాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అజార్,

గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బందారపు శ్రీనివాస్ గౌడ్, జాటోత్ రమేష్ నాయక్, లకావత్ ప్రవీణ్ నాయక్, ఎస్ కే యాకూబ్ పాషా, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్ యాదవ్, సొంటి లక్ష్మణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ముద్దుంగుల సంపత్, నాయకులు భూక్య వెంకన్న, గుగులోతు సుమన్, పోతరాజు కట్టయ్య, అంగిరేకుల నాగరాజు, నోముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీటీసీ మూడు పుల్ సింగ్.



ఖానాపురం నవంబర్ 3 వుదయం ప్రతినిది.మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన కడెం వెంకటనర్సు(45) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీటీసీ మూడు హెూల్ సింగ్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్, నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంజేపీ విద్యార్థి ఎంపిక



లక్షెట్టిపేట నవంబర్ 3: (వుదయం ప్రతినిధి): మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ కళాశాలలో చదువుతున్న రెండవ సంవత్సరం విద్యార్థి శ్యామ్ అండర్-19 కబడ్డీ రాష్ట్ర స్తాయి పోటీలకు సెలెక్ట్ అయ్యారని ఎస్ జి ఎఫ్ సెక్రటరీ బాబురావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3 తారీకు నుండి 5 వరకు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ హర్షం వక్తం చేసారు, పిల్లల్ని క్రమశిక్షణ తో పాటు, రాష్టస్థాయిలో సెలెక్ట్ అయ్యేలా తీర్చి దిదుతున్న పీడీ, పిఈటీ ని ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ కండువాలు కప్పుకొని విధులు నిర్వహిస్తున్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు.!

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎప్పుడూ అధికారంలోకి వచ్చినా మంథని నియోజకవర్గంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని విధులు నిర్వహిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారని అధికారుల తీరుపై ఆరోపిస్తూ వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు, జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటారం మండల 0 లోనీ ఓ గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు హాస్పిటల్ లో ఉంచి సరి అయిన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు మృతి చెందడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువుమరణించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రు లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. వైద్యురాలికి సంబంధించి కుటుంబ సభ్యులంతా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చలామణి అవడం వల్ల వైద్యురాలికి విధుల పట్ల భయం భక్తి లేకపోవడం వల్లనే ఇలా వ్యవహరిస్తుందని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అధికారులను పార్టీ కండువాలను కప్పి విధులు నిర్వహించే విధంగా ఆ ఎమ్మెల్యే వ్యవహరిస్తారని ఆరోపించారు మంథని నియోజకవర్గంలో 80% ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అట్టడుగు వర్గాలకు చెందిన బీద ప్రజలు ఉన్నారని వారి ప్రతినిధిగా వారి సమస్యలపై స్పందించడం జరుగుతుందని అన్నారు సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్ ,స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# రాజాపేట లో మహిళా బృందం సామూహిక పారాయణం



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 3 వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్య లక్ష్మి , ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, ఎక్కలదేవి పార్వతి, అనిత, కృష్ణ నీల, బోగ లత, ఉప్పల అన్నపూర్ణ, తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

# వరుస హత్యలు... పోలీసులకు సవాల్

## ఒకే తరహా హత్యలు.. ! - నిఘా నేత్రం నామమాత్రం.. ?

మెదక్, ( 2024 నవంబర్ 03 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. చిన్న శంకరంపేట మండలంలోని పద్మనాభ స్వామి ఆలయం వద్ద గల బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడు ఎవరు, ఎవరు చంపారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత నెల 24 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇదే తరహాలో గుర్తు తెలియని వ్యక్తి సగం కాల్చబడి, పక్కనే బండరాయి ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. తొమ్మిది రోజుల వ్యవధిలో రెండు ఒకే తరహా హత్యలు జరగడం పై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన వ్యక్తులు హత్యకు గురవుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గత నెల 24 న ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన హత్య కేసు నమోదు చేశారు. ఇప్పటికీ ఆ కేసును ఛేదించలేకపోయారు.

చనిపోయింది ఎవరనేది తెలియక ముందే మరో హత్య జరగడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు సవాల్ గా తీసుకొని విచారణ చేపట్టారు. ఈ రెండు కేసులు పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

# రక్తదానం చేస్తున్న మేక వెంకటేశ్వర రెడ్డి.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 3 వుదయం ప్రతినిధి : ప్రమాదం జరిగిన సమయంలో రక్తం అవసరమైన సమయంలో రక్తం రక్తదానం విలువ తెలుసుకున్నాను... అప్పటినుండి రక్తదానం చేస్తూ తెలిసిన వారితో రక్తదానం చేయిస్తున్నాను.... ఇప్పటికీ 102 సార్లు రక్తదానం చేశాను.... 400 సార్లు రక్తదానం చేస్తాను..... సేవ సాయంతోనే జీవితానికి సార్ధకత ఉంటుందని రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు మేక వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. 19 సంవత్సరాల నుండి ఇప్పటివరకు 102 సార్లు రక్తదానం ప్లేట్లెట్స్ అందజేసిన మేక వెంకటేశ్వర్ రెడ్డి, తోటి స్నేహితులు, బంధువులు, ఆప్తులు, తెలిసిన వందలాదిమంది తో రక్తదానం ప్లేట్లెట్స్ అందించారు. ఎందరో ప్రాణాలను కాపాడి వారితో వారి కుటుంబ సభ్యులతో దేవుడిలా కొనియాడుతూ చేతులెత్తి ముక్కించుకున్నారు. మేక వెంకటేశ్వర రెడ్డి లాంటి గొప్ప వ్యక్తి నమిల గ్రామంలో రాజపేట మండలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉండడం గర్వకారణమని జర్నలిస్టులు, పలు గ్రామాల పెద్దలు, ప్రజలు అధికారులు, ఉద్యోగులు, అన్ని పార్టీల నాయకులు ప్రశంసించారు. వ్యవసాయ సేద్యం చేస్తున్న రైతు వెంకటేశ్వర్ రెడ్డి తెలిసినవారికి, ఫోన్ చేసినవారికి, ఆస్పత్రులలో రక్తం అవసరమైన వారికి వెంటనే వెళ్లి రక్తదానం చేస్తూ అవసరమైన గ్రూపు రక్తాన్ని కూడా తోటి వారితో వెంకటేశ్వర్ రెడ్డి రక్తదానం చేయించారు. ఉస్మానియా హాస్పిటల్ లో, తర్వాత గాంధీ నీమ్స్, కిమ్స్, సన్షైన్, యశోద సికింద్రాబాద్, యశోద మలక్పేట్, కామినేని ఎల్బీనగర్,, కామినేని బొగ్గులకుంట, గ్లోబల్ హాస్పిటల్ లకిడికాపూల్, అవేర్ గ్లోబల్ హాస్పిటల్, జీవధార, రెడ్ క్రాస్ లోపల మార్లు, బాలాజీ, బసవతారకం, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కేర్ హాస్పిటల్ జనగాం రెడ్డి క్రాస్, భువనగిరి జిల్లా ఆస్పత్రి, కీర్తిలాల్ జువెలర్స్ లో సోమాజిగూడ లో బ్లడ్ డొనేషన్ క్యాంపులో ఒకసారి, రాందేవరావ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్, ఆర్వీఎం హాస్పిటల్, కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ లో ఉన్న పలుమార్లు చిన్నా సుపత్రుల్లో, పోలీసుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పలుమార్లు, కరోనా పాండమిక్ సిచువేషన్ లో ఫస్ట్ ,సెకండ్ విడత లో తన స్నేహితులతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో పలుమార్లు. ఎక్కువ మొత్తంలో సెయింట్ తెరిసా ఆసుపత్రి ఎర్రగడ్డ ఆసుపత్రిలో, రెడ్ క్రాస్ యొక్క బ్లడ్ డొనేషన్ క్యాంపులో ఎక్కువ మొత్తంలో రక్త దానం చేసారు . ఇందులో తన స్వార్థం కూడా ఉందని, ఇప్పటివరకు సంపత్ అనే వ్యక్తి 294 నాలుగు సార్లు రక్తము ఇచ్చి ప్రపంచ రికార్డు గిన్నిస్ బుక్ లో సొంతం చేసుకున్నాడని వివరిస్తూ ,ఇప్పుడు తన వయసు 45 సంవత్సరాలు. ఇప్పటివరకు 102 సార్లు రక్తదానం చేసినట్లు తన వయస్సు వయసు 45 సంవత్సరాలు కాగా, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 65 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు రక్తదానం చేయవచ్చని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ పిచ్చిరెడ్డి ద్వారా కూడా తెలుసుకున్నట్లు చెప్పారు. భగవంతుడు ఆయుశు ప్రమాణం కల్పిస్తే! 65 టీవీ సంవత్సరాల లోపు మొత్తంగా 400 సార్లు రక్తదానం చేయాలని తన ఆకాంక్ష గా మేక వెంకటేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయాలి.మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి

కోదాడ నవంబర్ 3 (వుదయం) ఆదివారం గుడిబండలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థకు నూతన చైర్మన్ గా నియామకమైన వంగవేటి



రామారావు కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి రామారావు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, క్రిబ్ కో ఆర్ జి బి మెంబర్ నంబూరి సూర్యం,పి ఏ సి ఎస్ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రీ గ్రామ ఆన్న భావు సాటే కమిటీ సభ్యులకు కమ్యూనిటీ హాల్ కొరకు ప్రొసిడింగ్ అందజేత

మాజీ ఎమ్మెల్యే గడ్డి విఠల్ రెడ్డి
మాజి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న
మాజీ జడ్పీటీసీ ఉత్తం భలే రావు
ఏ ఏం సీ డైరక్టర్ చిలింకర్ గంగాధర్
ప్రెసిడెంట్ కాఫీని తీసుకుంటున్న ఉమ్రీ గ్రామస్తులు



నిర్మల్ జిల్లా తానూర్ మండలం అక్టోబర్ 03 వుదయం విలేఖరి మండలం లోని ఉమ్రీ కే గ్రామంలో సాహిత్య రత్న అన్న భావు సాటే కమిటీ కమిటీ సభ్యులకు మాజి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న మరియు అధ్యక్షులు ఉత్తం భలే రావు సమక్షంలో మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విఠల్ రెడ్డి గారు 2.50,000 రెండు లక్షల యాభై వేల రూపాయలు ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయురాలు సీతక్క కి లిముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి విఠల్ రెడ్డి గారికి. ప్రత్యేక ధన్యవాదాలులికమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్నమాజీ జడ్పీటీసీ అన్న భావు సాటే క్రాంతి సేనా రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలే రావు చాక్ పెల్లి మాజీ సర్పంచ్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిలింకర్ గంగాధర్ సినిమా డైరెక్టర్ కొత్తూర్ శంకర్ చిలింకర్ శంకర్, చిలింకర్ మనోహర్ , చిలింకర్ వెంకట్,చిలింకర్ లక్ష్మణ్ , శ్రీకాంత్, చిలింకర్ సాయినాథ్, చిలింకర్ ప్రసాద్, విక్రం చిలింకర్ గైక్వాడ్ సాయినాథ్ ఝురి తది తరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు గ్రామ సభలోనే పంపిణీ చేయాలి

## సర్వాపురం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు దండుసుధాకర్



నడికూడ,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కొత్తగా ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే దిశలో అడుగులు వేస్తుంది అట్టి ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్ని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి అర్హులు అయినా నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించాలని నడి కూడా మండలం సర్వపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దండు సుధాకర్ అన్నారు. స్థానిక నాయకులు ఇండ్లను అసర చేసుకొని అమాయక ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాలు చేస్తారు. రాజకీయాలకు అతీతంగా పార్టీ కార్యకర్తలకి కాకుండా నిరుపేదలకు ఇండ్ల కేటాయింపు జరగాలంటే గ్రామ సభ ద్వారనే పంపిణి జరగాలని దండు సుధాకర్ డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు పారదర్శకంగా జరగకపోతే నిరుపేదల పక్షాన నిలబడి ఒక కార్యాచరణ రూపొందించి నిరుపేదలకు ఇండ్ల పంపిణి లో న్యాయం జరిగే వరకు ముందు వరుసలో ఉండి పోరాడుతాం అని అన్నారు.

# ప్రయత్నం నిరంతరం

సిరివెన్నెల గారి సాహిత్యం
ఎవ్వరు అర్థం చేసుకుంటారు?
ఎంత మంది ఆస్వాదిస్తారు?
కళాతపస్వి గారి
నేరము-శిక్ష ఎందరికి
ఒంటబడుతుంది?
నారాయణ రెడ్డి గారి విశ్వంభర
ఎందరు విన్నారు?
ఇదే లోకం నైజం
ఎవరి గోల వారిది
నీ పాట నువ్వే రాసుకో
పాడుకో, ముద్రించుకో,
ఎవరి గోల వారిది
అంతకంటే ఏమనుకోకు!
ప్రయత్నం విరమించకు
లోకకళ్యాణం ప్రథమ ఉద్దేశ్యం
"బురద నవ్వింది కమలాలుగా
పువ్వు నవ్వింది భ్రమరాలుగా
పుడమి కదిలింది చరణాలుగా
జడిమ కదలింది హరిణాలుగా
నీటికి రెక్కలు మొలిచి నింగినందుకుంది
నింగికి అడుగులు కదిలి నేలనందుకుంది
వేయి తోటలను నరికిన చేయి
పూయిస్తుందా ఒక్క పువ్వును
ఉర్వీతలాన్ని వణికించిన శక్తి
ఒక్క హృదయాన్ని జయిస్తుందా?"
ఇది ఎవరి కలం?

సీతా రామ రాజు సనపల

## సూర్యారావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు...



కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు సోదరుడు ధర్మపురి లక్ష్మి నర్సింహా స్వామీ దేవాలయం మాజీ ఛైర్మెన్ మాజీ వైస్ ఎంపీపీ తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జువ్వాడి సూర్య రావు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు గారు,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం పోతారం ప్యాక్స్ ఛైర్మెన్ సాగర్ రావు నాయకులు ఆడువాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక వేత్త రక్తదాన సందానకర్త ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం...

కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ 10వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ మహానంది 2024 అవార్డుల ప్రధానోత్సవం హన్మకొండలో నిర్వహించగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ సామాజిక వేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న-2024 అవార్డు చైర్మన్ కామిశెట్టి రాజు అందజేశారు ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు రక్తదానం చేయించడంలో ముందున్న కటుకం గణేష్ ను అవార్డుతో సత్కరించామని తెలిపారు అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని



కాపాడవచ్చునని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు పేర్కొన్నారు 3 కేటీఎల్ పి 1 సామాజిక వేత్త రక్తదాన సందానకర్త ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం అందజేస్తున్న ఆ సంస్థ చైర్మన్ కామిశెట్టి రాజు తెలిపారు

## విధి వంచించిన దంపతులకి అండగా సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ ...

కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) భీమారం మండల కేంద్రానికి చెందిన చిలివేరి జమున- శంకర్ దంపతులు పక్షవాతం బారినపడి 4 సంవత్సరాలుగా అవస్థ పడుతున్నా సమాచారాన్ని గల్ఫ్ ఉద్యమ నాయకులు గుగ్గిళ్ల రవి గౌడ్ ద్వారా తెలుసుకున్న సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) భీమారం మండల కేంద్రానికి చెందిన నాయకులు



యువకులతో కలిసి ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించారు బాధిత కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితి గురించి గ్రామస్తులు నరేష్ రెడ్డికి వివరించగా వెంటనే తక్షణ సహాయం కింద 5000 రూపాయిలు అందిస్తూ, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని అలాగే భవిష్యత్ లో ఫౌండేషన్ ద్వారా మరింత అండగా ఉంటామని భరోసా అందించారు ఈకార్యక్రమంలో తేలు నరేష్ రవిగౌడ్ బక్కురి నరేష్ ముంజు కిషన్ దువాస రామకృష్ణ హైమ్మద్ లక్ష్మిపతి గౌడ్ శేఖర్ గంగారాజం తదితరులు పాల్గొన్నారు

## దీపావళి సందర్భంగా నిరుపేదలకు చీరల పంపిణీ...

### వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు భూష మాధురి



కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళలకు చీరలు చిన్నారులకు దీపావళి పటాకులను అందజేసిన వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు భూస మాధురి ఈకార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు భూస మాధురి తదితరులు పాల్గొన్నారు

## అభిమానిని పరామర్శించిన పొనుగోటి దంపతులు 20 వేల ఆర్థిక సహాయం అందజేత

ఎండపల్లి, నవంబర్03(వుదయం విలేఖరి):మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన పిఎస్ఆర్ అభిమాని మాజీ గ్రామ వార్డు సభ్యులు గంగాధరి మల్లేశం ఇటీవల పాముకాటు కు గురై కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు



. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) మంజుల దంపతులు ఆదివారం చికిత్స పొందుతున్న భాదితుడిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆనంతరం 20 వేల ఆర్థిక సహాయాన్ని భాదితుడికి అందజేసి తన అభిమాని పై ఉదారతను చాటారు.తనను నమ్ముకున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని పిఎస్ఆర్ అభిమానులు చర్చించుకుంటున్నారు .

## వర్గీకరణకు మరో ఉద్యమం:మందకృష్ణ మాదిగ



ఖానాపూర్,నవంబర్ 3(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం, సుధీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.శనివారం సాయంత్రం జన్నారం పట్టణంలోని స్థానిక జ్యోతి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ధర్మ యుద్ధ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలు పాటు నాయకులు,విద్యార్థులు,అలుపెరగని ఉద్యమాలు చేశారని కొందరు స్వార్థపరులు ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణతో విద్యార్థులు భవిష్యత్తులో రాజకీయంగా,ఆర్థికంగా,ఉద్యోగ ఉపాధి అవకాశం ఉంటుందని సమాజంలో అన్ని వర్గాల ప్రజలసహకారం ఉందని,కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ తప్ప మిగతా రాజకీయ పార్టీలు కూడా వర్గీకరణకు ఏకీభవించాయని పేర్కొన్నారు.కొందరు స్వార్థ రాజకీయంతో వర్గీకరణకు అడ్డుపడుతున్నారని,కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో బడా నాయకుల ఒత్తిళ్లకు తలోగ్గి వర్గీకరణ అంశము పక్క తోవ పట్టించారని అన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా వర్గీకరణకు అనుకూలమని చెప్పి.దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, దేశ ప్రధానులు,రాష్ట్రపతులు వర్గీకరణకు ఏకీభవించిన కొందరు నీచ రాజకీయాలకు తలోగ్గి వర్గీకరణకు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షలు కొండ బ్రహ్మయ్య మాదిగ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ మాదిగ, మండల అధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జంగం రవి మాదిగ, ప్రచార కార్యదర్శి ముల్కాల రమేష్ మాదిగ, సీనియర్ నాయకులు మంద చిన్నయ్య మాదిగ, మామిడిపల్లి ఇందయ్య మాదిగ, దుమ్మల ఎల్లయ్య మాదిగ, దూమల్ల రమేష్ మాదిగ,మంద రాజేష్,శ్రీపల్లి అంజన్న మాదిగ, కొండుకూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు ప్రాణాన్ని బలితీసుకుంది



లింగాల ,నవంబర్03(వుదయం ప్రతినిధి): ఆహారంలో రోజు కోడిగుడ్డును తీసుకుంటే సమతుల్యమైన ఆహారాన్ని తీసుకున్నట్లుగా ఉంటుందని దానివల్ల మనిషి ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటుంటారు. కోడిగుడ్డులో ఉన్న ప్రోటీన్స్ విటమిన్స్ వల్ల మనిషి చకచక్యంగా ఉంటూ తన జీవన చక్రాన్ని ముందుకు వెళుతాడనిడాక్టర్లు పరిశోధన నిపుణులు అంటుంటారు.కానీ ఆ కోడి గుడ్డి మనిషి ప్రాణాన్ని బలి తీసుకుంటే ! వామ్మో కోడిగుడ్డు కూడా ప్రాణాన్ని బలి తీసుకుంటుందా అని ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. లింగాల మండల కేంద్రంలోని అప్పాయిపల్లి కమాన్ చౌరస్తా దగ్గర బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన తిరుపతయ్య 54 కోడిగుడ్డు తింటుండగా గొంతులో ఇరుక్కొని ప్రమాదశాత్తుగా మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు లింగాల మండల కేంద్రానికి ఎందుకు వచ్చిండు అనే విషయంపై మృతునికి తెలిసిన వ్యక్తితో మృతిని బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని వారు వచ్చిన తర్వాత ఎందుకు ఇలా జరిగిందని పూర్తిగా పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తామని లింగాల ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## జువ్వాడి సూర్యరావు భౌతిక గాయానికి నివాళులర్పించిన విద్యాసాగర్ రావు



కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ వాస్తవ్యులు లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయం మాజీ ఛైర్మెన్ మాజీ వైస్ ఎంపీపీ తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జువ్వాడి సూర్య రావు అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈపరామర్శలో కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## నిబద్ధత గల నాయకుడు రాజోజి భూమయ్య...

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్



కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) దాదాపు రెండు దశాబ్దాలకు పైగా ఉత్తమ ఉపాధ్యాయునిగా నిబద్ధత కలిగిన నాయకునిగా రాజోజి భూమయ్య అందించిన సేవలు అనిర్వచనీయమని ఎస్టియు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరి కిరణ్ లు పేర్కొన్నారు ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన ఆయనను ఎస్టియు జగిత్యాల జిల్లా శాఖ వివిధ మండల శాఖల ఆధ్వర్యంలో సన్మానించారు ఉపాధ్యాయ వృత్తిలోకి రాకముందు సర్పంచిగా ప్రజలకు సేవ చేసి ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో ఉపాధ్యాయునిగా ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత భూమయ్య సొంతమని వారు పేర్కొన్నారు అలాగే రాష్ట్రోపాధ్యాయ సంఘంలో మండల జిల్లా రాష్ట్ర నాయకునిగా అనేక ఉద్యమాలలో ప్రధాన భూమిక పోషించి సంఘ విస్తరణకు సంఘ బలోపేతానికి ఆయన చేసిన కృషి అనితర సాధ్యమని అన్నారు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పదవీ విరమణ పొందిన భూమయ్య సేవలు ఎల్లప్పుడూ అందించాలని వారి మార్గదర్శనం కార్యకర్తలకు ఎల్లప్పుడూ ఉండాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిరంచ రవీందర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్ రాష్ట్ర బదులు తిరుపతిరెడ్డి జిల్లా బాధ్యులు కత్తి రాజన్న పాలెపు శివరామకృష్ణ రాజేష్ రవూఫ్ అకీల్ అహ్మద్ వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్ల సాయి కుమార్ నల్ల రాజ్ కిరణ్ వెంకటరత్నం నరేష్ ప్రవీణ్ కృష్ణ రాజశేఖర్ రాజన్న మహేష్ కట్కం రమేష్ తడుక రమేష్ ఎస్టియు కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్ట రవీంద్ర చారి లు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2000 -2003 సంవత్సరం బ్యాచ్ బీకామ్ డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని కోరుట్ల లో నిర్వహించారు 21 సంవత్సరాల తరువాత విద్యార్థిని విద్యార్థులు ఆ సమయంలో డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు క్యాతం వెంకన్న ప్రస్తుత కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ సందీప్ పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు కె ప్రసాద్ కె రమేష్ పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ హన్మాండ్లు బూర్ల నరేష్ గంగాధర్ రాము తిరుపతిరెడ్డి గీత వినీల సంధ్య సుభాషిణి స్వప్న లు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సొంత నిధులతో సావిత్రిబాయి పూలే విగ్రహ ఏర్పాటు....

### సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్ పల్లి నవంబర్ 03 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సొంత నిధులతో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఆదివారం సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## కులగణనతో, వెనుక బడిన వర్గాలకు మేలే, అవకాశాలు ఉన్నా, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు పొందలేక పోయిన అనేక వర్గాలు

### గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



యాదాద్రి భువనగిరి /నవంబర్ 03వుదయం పతినిధి : మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... ఎప్పుడో బ్రిటిష్ కాలంలో జరిగిన కులగణన అదారంగానే ప్రస్తుతం ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, 76 ఏండ్ల స్వాతంత్ర భారతంలో పాలకులు స్వార్థంతో, కులగణన మానేసి, కేవలం జనగణన మాత్రమే చేస్తున్నారని ఫలితంగా అవకాశాలు ఉన్నా, ఆర్థికంగా, రాజకీయంగా, ప్రయోజనాలు పొందలేక పోయారని అన్నారు. 2014 లో కులగణన పేరుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం దశబ్ద కాలంగా, కులగణన కాదు, జనగణన కూడ చేపట్టలేదని విమర్శించ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సమగ్ర కులగణన సర్వే, సంచారజాతులతో సహా సమగ్ర గణాంకాలు చెయ్యాలని, అప్పుడే అన్ని వర్గాల సమాచార జాతులు, బిసి, ఎం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా న్యాయం జరిగేందుకు సర్వే దోహదపడుతుందని అన్నారు. ఈ కులగణనలో, ప్రభుత్వ సిబ్బంది పార్టీలకు అతీతంగా సంచారజాతులతో సహా, అన్ని కులాలు, వర్గాలను గుర్తించి నమోదు చెయ్యాలని కోరారు.

## అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ పదవ వార్షికోత్సవం...

### కాకతీయ పురస్కారాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డును అందుకున్న గాండ్ల మధురిమ

కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ 10వ వార్షికోత్సవం సందర్భంగా కాకతీయ పురస్కారాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమకు అందజేశారు అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు ఆర్గనైజర్ కూచన నాగజ్యోతి ఇలా ఆధ్వర్యంలో తెలంగాణ సెకండియర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమకు అందజేశారు కాకతీయ నంది అవార్డును అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రధానం చేశారు కరోనా కష్టకాలములో సేవలందించినందుకు ఈ అవార్డును అందజేశారు ఈ అవార్డును హనుమకొండ బస్టాండ్ దగ్గరలో గల పబ్లిక్ గార్డెన్ లో నేరెళ్ళ వేణుమాధవ్ ఆడిటోరియంలో అవార్డును తెలంగాణ సెకండ్ ఇయర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాండ్ల



మధురిమకు అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాండ్ల మాదిరిగా మాట్లాడుతూ అవార్డు పొందడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కరోనా సమయంలో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ యాజమానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు కరోనా సమయములో చేసిన సేవలను గుర్తించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు తాను అవార్డు పొందడం అంటే మరింత బాధ్యత పెరిగిందన్నారు
పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడంలో తాను ముందు ఉండడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం అందరూ సేవలందించడంలో ముందున్నారన్నారు రాబోయే కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సబ్ సెంటర్ ఏఎన్ఎం లకు అందరి సేవలను గుర్తించి అవార్డులు ప్రధానం చేయాలని కోరారు ఆరోగ్య కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కష్టాలు పడుతున్నారని తెలిపారు రోజురోజుకు పని భారం పెరుగుతుందని అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం ఆరోగ్య కార్యకర్తలు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు చాలీచాలని వేతనాలతో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సెకండ్ ఏఎన్ఎంలు ఎంతో పని చేస్తున్నారని తెలిపారు
వచ్చే ఏడాది ప్రతి ఒక్క ఆరోగ్య కార్యకర్తను గుర్తించి అవార్డు ప్రధానం చేయాలని ఆమె కోరారు

## రవీంద్ర జడేజా మరో నయా రికార్డు..

భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా టెస్టుల్లో మరో రికార్డు నెలకొల్పాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఒకే సీజన్‌లో 50 వికెట్లు పడగొట్టిన రెండో భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 202325 ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో జడేజా 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఈ సీజన్‌లో భారత మరో స్టార్ స్పిన్నర్ అశ్విన్ 62 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కాగా, జడేజా ఓవరాల్‌గా డబ్ల్యూటిసి టోర్నీలో ఇప్పటి వరకు 126 వికెట్లు పడగొట్టి ఏడో స్థానంలో నిలిచాడు. అశ్విన్ 194 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# జిన్న సతీష్ రెడ్డి ఘన సన్మానం




శ్రీరాంపూర్ మండల ,నవంబర్03(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో, కీ.శే. జిన్నా మోహన్ రెడ్డి గారి కుమారుడు జిన్న సతీష్ రెడ్డి, ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి డీఎస్సీలో సాంఘిక శాస్త్రంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా ఎంపిక కయ్యారు. ఈ సందర్భంగా, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మరియు గ్రామ యువత ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి దేశ భావితరాలను తయారు చేసేటువంటి గొప్ప ఉద్యోగమని, స్థానికుడు జిన్నా సతీష్ రెడ్డి ఎంపిక కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్య అందించి, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం, మాజీ వార్డ్ మెంబర్ కలవల శ్యామ్, బూర్ల రవి, యు.ఎస్.ఎఫ్.ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సురేష్, గ్రామ యువత వినోద్ నరేందర్, శ్రీకాంత్, రఫిక్, రమేష్, నరేష్ అజయ్, సాయి, మహేష్, మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సహస్ర గాయత్రి హెూమం..



నాగర్ కర్నూల్ నవంబర్ 03(వుదయం ప్రతినిధి) సహస్ర గాయత్రి యజ్ఞ సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు నాగర్ కర్నూల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో జే. శివరాములు,బేబీ శ్రీ దంపతులతో గాయత్రి మహా యజ్ఞ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు సహస్ర గాయత్రి యజ్ఞ కమిటీ అధ్యక్షులు కటకం విజయకుమార్ తెలిపారు. భక్తుల కోరిన వారి ఇంటిలో లేదా దేవాలయాలలో సహస్ర యజ్ఞ సమితి వారి ఆధ్వర్యంలో ఉచితంగా సహస్ర గాయత్రి యజ్ఞం చేయనున్నట్లు తెలిపారు. భక్తులు పూజ సామాగ్రి తెచ్చుకోవాలని అన్నారు. హెూమాలు నిర్వహించడంతో భగవంతుని కృపా కటాక్షలతోపాటు,ప్రకృతికి విశేషంగా తోడ్పాటు అవుతుందని అన్నారు. వివరాలకు 9440205792 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మిడిదొడ్డి శివశంకర్,ఏం. చంద్రశేఖర్,ఆకారపు ఫణికుమార్,ఏం.శ్రీనివాసులు,గిరి కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించాలి - బర్రె జహంగీర్



యాదాద్రి భువనగిరి / అక్టోబర్ వుదయం ప్రతినిధి : ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యుత్ వినయోగదారులకు సంతృప్తికర సేవలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆదివారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వినియోగదారుడు విద్యుత్ సంస్థపై ఆధారపడ లేదని, విద్యుత్ ఉద్యోగులే వినియోగదారులపై ఆధారపడ్డామనే విషయం దృష్టిలో పెట్టుకొని వివిధ సేవల కోసం తమ వద్దకు వచ్చే వినియోగదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యుత్ వినియోగదారులు సంతృప్తి కారంగా ఉండేలా సిబ్బందికి, అధికారులకు సూచించారు. విద్యుత్ కోతలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అలాగే భువనగిరి పట్టణంలోని ఆబాద్, ఇందిరానగర్, పోచమ్మవాడ, జంఖన్ గూడ, ఎల్బినగర్, బహార్ పేట, హౌసింగ్ బోర్డు కాలనీలో ఓల్టేజ్ లూప్ లైన్ కోసం అదనపు ట్రాన్స్ఫర్ లు ఏర్పాటు చేయాలని అలాగే పట్టణంలోని పహాడి నగర్ హై టెన్షన్ వైర్ పనులు మరియు పట్టణంలో ప్రధాన రహదారికి ఇరు వైపుల ఉన్న అసంతృప్తిగా ఉన్న టవర్స్ ప్రారంభించాలని విద్యుత్ అధికారులను కోరారు.

# గుడి పేరుతో ఘరానా మోసం.?



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి) గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ గుడి పేరుతో కార్మికుల వేతనాల నుండి 500 రూపాయలను పేషీట్ ద్వారా రికవరీ చేయించుకొని ఏఐటీయూసీ ఖాతాలో వేసుకోవడం పై తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం యూనియన్ తీవ్రంగా ఖండిస్తుంది అని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు చట్ట ప్రకారము కార్మికుల వద్దకు వచ్చి కార్మికులను మెప్పించి వారి అనుమతితో సభ్యత్వ రుసుమును చేసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ చట్ట విరుద్ధంగా కార్మికులకు తెలియకుండా కార్మికుల అనుమతి లేకుండా యాజమాన్యంతో కుమ్మక్కై గుడి పేరుతోనే 500 రూపాయలను ఏఐటీయూసీ సంఘం తీసుకొని ఘరానా మోసానికి పాల్పడిందని ఆరోపించారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు 18 35 అనే కోడ్ దేవాలయానికి సంబంధించిన లావాదేవీలను సూచిస్తుందని 18 75 కోడ్ మాత్రమే యూనియన్లకు సంబంధించిన సభ్యత్వ రుసుమును వసూలు చేసుకోవడానికి చట్టం అవకాశం కల్పించింది. నేరుగా కార్మికుల వద్ద చందా అడిగే దమ్ము లేక ఏఐటీయూసీ నాయకులు దొడ్డిదారిన టెంపుల్ పేరుతో పైసలు వసూలు చేయడానికి సింగరేణి కార్మిక వర్గమంతా ఏఐటీయూసీ నాయకులను నిలదీయాలని టీఎస్ యుఎస్ కార్మిక సంఘం పిలుపునిస్తుందని పేర్కొన్నారు.

దొడ్డి దారిన కార్మికుల వేతనాల నుండి రికవరీ చేయించుకున్న 500 రూపాయలను వెంటనే కార్మికుల ఖాతాలోకి జమ చేయాలని ఏఐటీయూసీ సంఘాన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైన బాసర శ్రీ నాగభూషణ విద్యాలయం విద్యార్థులు




బాసర నవంబర్ 03 ( వుదయం ప్రతినిధి ) రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన బాసర విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మండల్ మస్కాపూర్ గ్రామంలో జరిగిన జోనల్ లెవెల్ యోగ పోటీలలో అండర్ -14 బాలుర విభాగంలో డి.అవినాష్ మొదటి ర్యాంకు ఎం. చరణ్ రెండవ ర్యాంకుఅండర్ - 17 బాలుర విభాగంలో B. సాయి మూడవ ర్యాంకుఅండర్ - 14 బాలికల విభాగంలో %జష్ట్ర%. అవంతి మొదటి ర్యాంకు రావడం జరిగింది. శ్రీ నాగభూషణ విద్యాలయం బాసర విద్యార్థులు వీరు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బాబురావు సార్ యోగ మాస్టర్ మల్లేష్ తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు వైస్ ప్రిన్సిపాల్ సులోచన మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# బిజెపి రాష్ట్ర పార్టీ ఇచ్చిన సభ్యత్వ టార్గెట్ పూర్తి చేశము.

**జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**



నర్సంపేట ,నవంబర్03(వుదయం ప్రతినిధి ): నర్సంపేట నియోజకవర్గం లో రాష్ట్ర పార్టీ ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసుకొని సభ్యత్వంలో రికార్డ్ స్థాయిలో దూసుకుపోతున్నమని సెప్టెంబర్ 2 వ తేదీ నుంచి తలపెట్టిన బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇప్పటివరకు 22500 సభ్యత్వం పూర్తి చేసామన్నారు. డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు దేశంలోనే బర్వన్ గా ఉందన్నారు. మోడీ నాయకత్వం దేశానికి అవసరమని ప్రజలు గుర్తించారని అందుకే మూడోసారి ప్రధానిగా అవకాశం ఇచ్చారన్నారు. 10 సంవత్సరాల క్రితం అభివృద్ధిలో, మౌళిక వసతుల కల్పనలో 70 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ విఫలమైందని, ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్, ముద్ర రుణాల వంటి సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బీజేపీలో సభ్యునిగా చేరడం ప్రతి ఒక్కరికి గౌరవమన్నారు. సభ్యత్వ నమోదులో జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను అత్యధికంగా సభ్యత్వంలో భాగస్వామ్యం చేశామన్నారు. తెలంగాణలో 2028లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రియాశీల సభ్యత్వం నర్సంపేట నియోజకవర్గం నుండి 145 మంది క్రియాశీల సభ్యత్వం పొందారు అని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి అహర్నిశలు కష్టపడి పని చేసిన మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు మరియు వివిధ మోర్చాల నాయకులకు, మహిళా మోర్చ సోదరీమణులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో 100కు 100% ప్రతి గ్రామము నుండి సర్పంచ్ అభ్యర్థులు మరియు పోటీ బరిలో నిలబడతారని అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎలక్షన్ లో అత్యధిక శాతం యువతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు భానోత్ వీరన్న, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ గోల్యా నాయక్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాము, కొనుకటి నవీన్, తౌటం నిశాంత్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, పొదిళ్ల రామచందర్ మరియు బిజెపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి 22 వేల సభ్యత్వం చేరుటలో దళితుల కృషిని మరువలేను.

**బిజెపి సీనియర్ నాయకులు కునమల పృథ్వీరాజ్.**

నర్సంపేట ,నవంబర్03(వుదయం ప్రతినిధి): రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఇచ్చిన సభ్యత్వ నమోదులో నర్సంపేట డివిజన్లో 22 వేల సభ్యత నమోదు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి సహకరించిన బిజెపి కాంటస్తేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు కి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి కి, మండల అధ్యక్షులకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు నా తోటి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఈ కార్యక్రమానికి కృషి చేసిన ప్రతి ఒక్క నాయకుడికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో దళితులు ఎక్కువ శాతం పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత 41 రోజులుగా జరుగుతున్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో 22 వేల సభ్యత్వ నమోదు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సభ్యత నమోదు ఇంత పెద్ద ఎత్తున ప్రజలందరూ కృషి చేసినటువంటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు జిల్లా నాయకులకు ముఖ్యంగా కార్యకర్తలకు, దళిత సోదర సోదరీ మణులందరికీ మరొకమారు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ మరియు దేశం కోసం ధర్మం కోసం నిలబడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం పొందడానికి ఆసక్తి ఉన్న దళితులందరూ కూడా ఈనెల 10వ తారీఖు లోపు దళితులందరూ పార్టీ సభ్యత్వం తీసుకొని దళితుల అభ్యున్నతికై కృషి చేస్తున్న నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీకి మనమందరం భాగస్వాములు కావాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కుటుంబంలో సభ్యత్వం తీసుకోవడం భారతదేశ అభివృద్ధిలో మనం భాగ్య భాగస్వామ్యం అయినట్టు అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కునుమల పృధ్వీరాజ్ తెలిపారు.




# ఎలుకతుర్తిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డిఓ ...



రైతులతో మాట్లాడుతున్న ఆర్డిఓ నాగ పద్మ

ఎల్కతుర్తి నవంబర్ 3(వుదయం ప్రతి నిది) ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఈరోజుఎలుకతుర్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి డిఆర్డిఓ నాగ పద్మజ సందర్శించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం రైతుల వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగినది రైతులతో ముఖాముఖి మాట్లాడినారు ధాన్యం ఆరబెట్టుకొని సెంటర్ కు తీసుకురావాలని సూచించినారు ధాన్యం తేమశాతం , జిల్లాలో మొట్టమొదటిసారిగా కాలిపర్స్ కొలమానం ద్వారా సన్న రకం ధాన్యాన్ని గ్రేడింగ్ విధానాన్ని ప్రారంభించడం జరిగినది,సెంటర్లో అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉండాలని సిబ్బందిని ఆదేశించినారు ఇట్టి కార్యక్రమంలో డిపిఎం ప్రకాష్ ఏపిఎం రవీందర్ , ఏ ఈ ఓ పున్నంచందర్, సిసి రవీందర్ కమిటీ మెంబర్స్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కార్తీక దీపోత్సవానికి నూనె, గోశాలకు దాన బస్తాల వితరణ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి) కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాసో త్సవాలను పురస్కరించుకొని ఆదివారం హనుమకొండ కు చెందిన జయకృష్ణ హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ జగదీష్ బాబు, సౌమ్య బండారి లింగమూర్తి అన్నపూర్ణ, బండారి విజయ్ కుమార్ శ్రీదేవి సాయి దర్శిని కృష్ణ తేజస్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ లతో పాటు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దీపోత్సవానికి నూనెను గోశాలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జంగా రాఘవరెడ్డి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3.రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డా.నికిత రెడ్డి-అవినాష్ రెడ్డి ల వివాహం మడికొండలోని ప్రైవేటు గార్డెన్స్ లో జరుగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను న పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు ఆశీర్వదించినట్టే తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో ప్రజలను మోసం చేయలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

నర్సంపేట బరాస రూరల్ మండల కమిటీ.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3.బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాజాపల్లి గ్రామంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో ప్రజలను మోసం చేయలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది అని ఆయన విమర్సించారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి బీసీ కుల ఘనన సర్వే పై ప్రజల్లో భయాందోళన నెలకున్నాయి అని బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగొట్టే ఉద్దేశం కనబడుతుందని ఆయన విమర్శించారు. సర్వే ద్వార ప్రజల యొక్క ఆర్థిక లావాదేవీలు తెలుసుకొని 6 గ్యారంటీల పథకాలను ఎగ్గొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతుందిన్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహాలను భయందోలనలను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరములు, క్లస్టర్ ఇంచార్జి లు మోతే పద్మనాభ రెడ్డి, కొమళ్ళ గోపాల్ రెడ్డి, మంచిక నర్సయ్య గౌడ్, కట్ల సుదర్శన్ రెడ్డి, మోటురి రవి, కాడారీ కుమారస్వామి, తాళ్ళపెల్లీ రాం ప్రసాద్, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో నూతన ఎనర్జీ పాలసీ

- ♦ విద్యుత్ నిష్ణాతులు, మేధావులు, ప్రజల అభిప్రాయాలతో అసెంబ్లీలో చర్చించి నూతన పాలసీని ప్రకటించనున్నాము
- ♦ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నల్లగొండ నవంబర్ 03(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ -1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో వై టి పి ఎస్ యూనిట్- 2 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన ఎనర్జీ పాలసిని ప్రకటించనున్నట్లు



ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామని, 2028 -29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండవచ్చని అంచనాలు రూపొందించడం జరిగిందని, ఇది 2034- 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. డిమాండ్ కనుగుణంగా విద్యుత్తు ఉత్పాదన పెంచుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నదని, రాష్ట్ర పురోభివృద్ధిని, వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికల తో ముందుకు పోతున్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలు, ఇతర అవసరాలకు విద్యుత్తు లేదు అని అనిపించుకోకుండా అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆయన వెల్లడించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని బహుళ జాతి కంపెనీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, మార్కెటింగ్, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వారు ఆశించిన గ్రీన్ పవర్ ను అందించేందుకు, ఆ విధమైన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదన





చేపట్టనున్నామని, భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ రంగం దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నదని చెప్పారు. అంతకుముందు ఉప ముఖ్యమంత్రి,
మంత్రులు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్ ను ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు వై టి పి ఎస్ చైర్మన్ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కే.జయవీర్ రెడ్డి ,వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టి పి సి సి ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో బీసీల వాటా కోసం పోరాటం చేస్తాం



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి) దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో బీసీల వాటా కోసం పోరాటం చేస్తాం అని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు,ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడాతు, అయిదు శాతం కూడా లేని బీసీలకు పది శాతం రిజర్వేషన్ కోసం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తెచ్చి బీసీలకు ఉద్యోగాల నియామకాల్లో మోసం చేస్తున్నరని ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు, బీసీ ప్రధాన మంత్రి నని చెప్పుకొనే నరేంద్ర మోడీ బిసిలపై కక్ష సాధింపు చర్యలకు ఎందుకు పాల్పడుతున్నాడని అన్నారు, కుల గణన చేయాలని, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశ వ్యాప్తంగా బీసీలు పోరాటం చేస్తుంటే ఆ పోరాటాలను ఏమాత్రం పట్టించుకోకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా రిజర్వేషన్, అగ్రవర్ణాలకు అధికారం కట్టబెట్టే కుట్రలో భాగంగా సామాజిక న్యాయం లేని మహిళ బిల్లును, పేద వర్గాలపై కక్ష సాధించే పౌరసత్వ బిల్లు, పేదలను విద్యకు దూరం చేసే నూతన విద్య విధానాలు లాంటి చట్టాలను మాత్రం తెచ్చి బలహీన వర్గాలను ఇంకా పేదరికంలో బానిసత్వంలో ఉంచాలనే ఎజెండాను సాగిస్తున్నారని అన్నారు, దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో బీసీల వాటా, అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు కల్పించెందుకు పోరాటం చేస్తామని అన్నారు అదేక్రమంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని నియమించిన జాతీయ అధ్యక్షుడు జక్కాని సంజయ్ కుమార్.జిల్లా కన్వీనర్ గా ఖ్యాత మహేందర్, కో కన్వీనర్ లుగా సామల హరీష్, చెన్నావెన అనిల్ కుమార్, బండి రాజులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, అశోక్, శంకర్, వినయ్, మొర్రి తిరుపతి, తుమ్మలపల్లి నవీన్, సాంబారి నాగరాజు, వైనాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 5న ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

– ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



యాదాద్రి భువనగిరి / అక్టోబర్ వుదయం ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ నెల 5వ తేదీన ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ధర్నాకు సంభ%శీ%దించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ... మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చి నేటికీ 11నెలలు కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని ఆయన అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతి నెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10 వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ఈనెల 5వ తేదీన ఇందిరాపార్క్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ (రాణా) ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు భూపాల్ రెడ్డి, సింగిరెడ్డి సుధా మోహన్ రెడ్డి, లక్ష్మణ్, శేఖర, శ్రీహరి, వంశీ, జావీద్, మఖ్బుల్, సాయి, వినయ్ ప్రవీణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు తండ్రి భౌతికకాయానికి నివాళు లర్పించిన - మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట : అక్టోబర్ వుదయం ప్రతినిధి : యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు తండ్రి మేడబోయిన కొమురయ్య ఆదివారం అనారోగ్యంతో మరణించాగా వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్. వారితోపాటు యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పి ఎ సి ఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, తాజా మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య, మైలారిగూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మెడికల్ సీట్ సాధించిన నిరుపేద దళిత బిడ్డకు దళిత సంఘాల సన్మానం...

ఎల్కతుర్తి నవంబర్ 3 ( వుదయం ప్రతి నిది) ఎలుకతుర్తి మండలంలోని జీలుగుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూతురు ఆరెపల్లి అక్షయ డాటర్ ఆఫ్ రాజయ్య నిరుపేద దళిత బిడ్డకు మేడ్చల్ జిల్లా ఆర్విఎం కాలేజీలో మెడికల్ సీటు సాధించినందుకు గాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆరేపల్లి అక్షయనుసాల్వతో ఘనంగా సన్మానించారు. అక్షయ తండ్రి రాజయ్య తెలిపిన వివరాలు ప్రకారం. పదవ తరగతి బెస్ట్ అవెలెబుల్ ఎస్ వి మోడల్ స్కూల్ జమ్మికుంటలో సెలెక్ట్ అయి పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ పాస్ అయిందని అలాగే ఇంటర్మీడియట్ హనుమకొండ జిల్లా భీమదేవరిపల్లి మండలం వంగర గురుకుల బాలికల పాఠశాలలో చదివి మేడ్చల్ జిల్లా ఆర్విఎం కాలేజీలో మెడికల్ సీటు కన్వీనర్ కోటాలో సాధించినందుకు గాను నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు అలాగే నా కష్టానికి ఫలితం దక్కిందని రాజయ్య సంతోషాన్ని వెలిబుచ్చారు ఈ సందర్భంగా



మెడికల్ సీట్ సాధించిన అక్షయకు దళిత సంఘాల సన్మానం

అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా మెడికల్ సీట్ సాధించిన ఆరేపల్లి అక్కకు రాష్ట్ర అంబేద్కర్ సంఘం పక్షాన కృతజ్ఞత అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మేకల చేరాలు అక్షయ తల్లిదండ్రులు రేణిగుంట్ల సాంబయ్య శనిగరం వెంకటేష్ స్వామి రావు వెంకటయ్య జూపాక జంక్షన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# యాపర్లలో ఘనంగా సరస్వతీ విగ్రహా ప్రతిష్ట



వనపర్తి నవంబర్ 03(వుదయం ప్రతినిధి):పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహావిష్కరణ వేదపండితుల అధ్వర్యములో హెూమం,నవగ్రహ పూజ విగ్రహప్రతిష్ట కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహం ఏర్పాటు చెయ్యడం పట్ల సుదీ రెడ్డి శ్రీహరి రెడ్డి తండ్రి నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, బాబు స్వరాజ్జం రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవికుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, మన్నెం, వినోద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మొహినోద్దీన్, ఈశ్వర్ రెడ్డి, రమేష్, శివాని,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.



కాగజ్ నగర్,నవంబర్3,(వుదయం ప్రతినిధి): కాగజ్ నగర్ పట్టణం సర్సిల్క్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం రోజున కౌటాల మండలం ముత్తంపేట్ గ్రామానికి చెందిన నలుగురికి (4 కలిపి మొత్తం:రూ.1,01,000) సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు.

# మెట్ పల్లి ఆటో యూనియన్ డిపో చౌరస్తా నూతన కమిటీ ఏర్పాటు...



మెట్ పల్లి నవంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి ఆటో యూనియన్ డిపో చౌరస్తా నూతన కమిటీ ఏర్పాటు చేశారు నూతన అధ్యక్షులుగా రంగు సంపత్ గౌడ్ గౌరవాధ్యక్షులుగా పూదారి నర్సాగౌడ్ ఉపాధ్యక్షులుగా ఎస్ నరేందర్ క్యాషియర్ గా కుడుముల లక్ష్మణ్ సెక్రెటరీగా రైటర్ గా భష్పం నరేందర్ సంఘ సభ్యులు దాసరి బుచ్చయ్య రాజు సాయికుమార్ పోచయ్య యాదవ్ రవి తేజ ఐలయ్య జి రాజారెడ్డి రంగు రాంగౌడ్ సంఘ సభ్యులుగా ఎన్నికైనారు ఎన్నికల కమిటీ తెలిపారు తమ ఎన్నికలకు సహకరించి సంఘ సభ్యులకు ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికైన వారిని సంఘ సభ్యులు సన్మానం చేశారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శ 5000 ఆర్థిక సాయం



వెల్దండ నవంబర్ 3 (వుద యం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన బొక్కల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అంతక్రియలో పాల్గొని లింగయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మృతునిభార్య బొక్కల లక్ష్మమ్మ ను ఓదార్చి కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా కల్పించి 5000 ఆర్థిక సాయం అందజేశారుఅదే విధంగా మృతి చెందిన ఆలూరి ఆయన కుటుంబాన్ని పరామర్శించి జంగయ్య కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారుఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య ,ఎండి రషీద్, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, కొండిగాడి శ్రీను, గంగపు సాయిబాబు, పుట్ట యాదయ్య, అన్నపు రామస్వామి, బస్సునమోని వెంకటయ్య, దాసరి మహేష్,గంగపోగు ఆంజనేయులు, బొక్కల చంద్రశేఖర్, గోరేటి భరత్, పుట్ట శివ, మట్ట భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామకృష్ణాపూర్ /అక్టోబర్ 03(వుదయం ప్రతినిధి)విద్యుత్ వినియోగదారులకు తేదీ 04-11- 2024 సోమవారం రోజున ( నాలుగు వరుసల రోడ్ )వర్క్ కోసంఉదయం 10.00గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు క్యాతన పల్లి మున్సిపాలిటీ పరిధిలొని గద్దెరాగాడి,క్యాతనపల్లి పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయము ఉంటుందని ఏ ఇ ప్రభాకర్ తెలిపారు.

# ఇసుక లారీని పట్టుకున్న సీఐ...



మెట్ పల్లి నవంబర్ 03 (వుదయం విలేఖరి) ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బస్ డిపో వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక లారీ నంబర్ టీ ఎస్ 16 యూపే 0006 ను ఆపగా అందులో ప్రభుత్వం ఇచ్చే ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక లోడును నింపి ఉ ండగా డ్రైవర్ను విచారించగా అతడు కథలాపూర్ నుండి దొంగతనంగా ఇసుకను తీసుకొస్తున్నానని ఇసుకను తీసుకొనిపోయి నిజామాబాదులో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నానని తెలియపరచగా అట్టి డ్రైవర్ను లారీ ఓనర్ను అదుపులోనికి తీసుకొని అట్టి లారీని తదుపరి చర్య నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించి పోలీస్ స్టేషన్లో డ్రైవర్ లారీ ఓనర్ పై కేసు నమోదు చేయనైనది సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి ఇకనుండి ఎవరైనా లారీ యజమానులు దొంగతనంగా ఇసుకను ప్రభుత్వ అనుమతి లేకుండా తీసుకువచ్చినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించాడు

# అధ్యక్షునిగా సర్దార్ రంజీత్ సింగ్



లక్షెట్టిపేట నవంబర్ 3: (వుదయం ప్రతినిధి):సిక్కు కుల సంఘాల అధ్యక్షులు గా సర్దార్ రంజీత్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణం లోని స్థానిక గురునానక్ గార్డెన్ లో 10 జిల్లాల సిక్లిగర్ (సిక్కు) కుల సంఘ సమావేశంలో సర్దార్ రంజీత్ సింగ్ ను ఏకగ్రీవంగా ( ఆదిలాబాద్, కొమురం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట) 10 జిల్లాల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సర్దార్ రంజీత్ సింగ్ మాట్లాడుతూ...... నాపై నమ్మకంతో ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు. అదేవిధంగా సిక్కుల సంఘం అభివృద్ధి కి తోడు పాటు అందిస్తాను అని తెలియజేశారు. ఈ సమావేశం లో 10 జిల్లాల సిక్లిగర్ అధ్యక్షులు దేశాయ్ సింగ్,సంతోక్ సింగ్,చతర్ సింగ్, ప్రతాప్ సింగ్, ధ్యాన్ సింగ్, కిర్ పాన్ సింగ్, రామ్ సింగ్, జగన్ సింగ్, ఇంద్రజిత్ సింగ్, జిందాల్ సింగ్, జీత్ సింగ్, అనిల్ సింగ్, జితేందర్ సింగ్, రామారావు సింగ్, సిక్ సోదరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ ,నవంబర్03(వుదయం ప్రతినిధి): వలిగొండ ఆవాస గ్రామం మల్లేపల్లికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు.ఆదివారం అతని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ మెడికల్ షాప్ యజమాని కొందూరు భాస్కర్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల రాజు, కాసుల వెంకటేశం, కొందూరు సాయి, పల్లెర్ల లక్ష్మయ్య, పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల మత్స్యగిరి, పల్లెర్ల సహదేవ్, పల్లెర్ల పెంటయ్య, నాగరాజు, స్వామి, లింగస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డా.రూపాస్ ఉమెన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ...



కుత్బుల్లాపూర్, నవంబర్ 3,(వుదయం ప్రతినిధి ),దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డా.రూపాస్ ఉమెన్ హెల్త్, ఫెర్టిలిటీ సెంటర్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు శామీర్ పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రంగయ్య, మాదాస్ నవీన్, అనీల్ రెడ్డి, అరుణ్, నిర్వాహకులు డా.రూపా, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలుపండి సిర్పూర్ ఎమ్మెల్యే.



కాగజ్ నగర్, నవంబర్3,(వుదయం ప్రతినిధి) : సిర్పూర్ ఫారెస్టు రేంజ్ ఆఫీసు ఎదుట సోమవారం రోజు నుండి మొదలయ్యే ఆమరణ నిరాహార దీక్షకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలపండి అని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సిర్పూర్ టౌన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం రోజున పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను నిరసిస్తూ రేపు ఉ దయం 9 గం.ల నుండి తాను ఆమరణ నిరాహార దీక్షను మొదలు పెడుతున్నానని, సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరూ ఈ దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఫారెస్ట్ బాధితులు ఎక్కడున్నా ఈ దీక్షకు వచ్చి సంఘీభావం తెలిపి, దీక్షలో కూర్చోవాలని కోరారు. సిర్పూర్ రేంజర్, సెక్షన్ ఆఫీసర్ను వెంటనే సస్పెండ్ చేయాలని, వారికి వత్తాసు పలుకుతూ వారికి అండగా నిలుస్తున్న డీఎఫ్ఓను వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ రేంజ్లలో అడ్డగోలు అక్రమ సంపాదనకు మరిగిన ఫారెస్ట్ అధికారులను కాపాడుతూ వారికి నెలవారీ టార్గెట్లు పెట్టి ముడుపులు వసూలు చేస్తున్న డీఎఫ్ఓ తీరును నిరసించారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు అటవీ శాఖ మంత్రికి ఫిర్యాదు చేశామని, అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్ కు కూడా సిర్పూర్ లోని బెంగాలీ క్యాంప్ రైతులపై జరిగిన థర్డ్ డిగ్రీ విషయంపై ఫిర్యాదు చేశామని, వారు కూడా రంగంలో దిగుతారని తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులైన కాంపా నిధులను డీఎఫ్ఓ దుర్వినియోగం చేశారని, వాటిపై సిబిఐ ఎంక్వయిరీ కోసం లేఖ రాశామని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకునేదాకా ఈ పోరాటాన్ని ఆపేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్ములే శంకర్, నరులె వాను పటేల్, సీనియర్ నాయకులు నీరటి సత్యనారాయణ, నేరేల్ల అశోక్, ఒడ్డేటి నాని, అశోక్ ఆర్య, చనకపురే శంకర్, రాచర్ల మహేష్, మనోజ్ మండల్, దంద్రే శంకర్, సంతోష్, భగవాన్, దుర్గం ప్రశాంత్, సాయి భనార్కర్, జావిద్ అహ్మద్, చౌదరి సునీల్ పైడి ప్రకాష్, ఆత్మకూరి కుమార స్వామి, నూలిగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనే జ్ఞాన వేదిక లక్ష్యం

## వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్



వర్ధన్నపేట నవంబర్ 3 ( వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో యూత్ ఫర్ డెమోక్రటిక్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా ఆర్థిక సామాజిక రాజకీయ విజ్ఞాన కేంద్రాన్ని వరంగల్ మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా మాజీ ఎంపీ దయాకర్ మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రజలలో యువతలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ గ్రామాన మహనీయుల ఆలోచన విధానాన్ని వ్యాప్తించ చేసే విధంగా జ్ఞాన సమాజం నిర్మాణం కోసం జ్ఞాన వేదిక పనిచేస్తుందని స్వచ్ఛంద సంస్థ పని విధానంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి ఒక నూతన కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన వేదిక కేంద్రాన్ని నిర్వహించిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ సన్మానించారు. జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ విజ్ఞాన వేదిక విద్యా అవగాహనపై ఆర్థిక అభివృద్ధి కొరకు సామాజికపరమైన అంశాలను చర్చించి రాజకీయ అభివృద్ధి వేదికగా పనిచేస్తుందని తెలియజేశారు మహనీయుల ఆశయ సాధనలో భారత రాజ్యాంగం పట్ల అవగాహనతో పాటు గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, అంబేద్కర్ వాది వ్యాపారవేత్త ఇల్లందుల సుదర్శన్, మాదిగ జేఏసీ నాయకులు మిద్దపాక రవీందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జన్ను రాములు చిన్నపాక శ్రీనివాస్, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, వల్లందాస్ వెంకన్న, కంచర్ల మహేష్, గోలి సుధాకర్ చిన్న పెల్లి రాజు, మారతల్లి ఎల్లయ్య, జంగిలి బాబు, జన్ను రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సదర్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి అక్టోబర్ వుదయం ప్రతినిధి : మండలం లోని ముల్కలపల్లి గ్రామంలో యాదవ కుల సోదరులు నిర్వహించిన సదర్ పండుగ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ముల్కలపల్లి గ్రామ యువకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి దున్నపోతుతో సయ్యాటలాడారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



బెల్లంపల్లి, నవంబర్03 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని శ్రీ విష్ణు శివానికేతన్ పాఠశాలలో 2004-2005 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండలంలోని సురభి పంక్షన్ హాల్లో సందడిగా సాగింది.ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉ న్నత స్థానాల్లో స్థిరపడ్డ సుమారు60 మంది పూర్వ విద్యార్థులు ఇరవై ఏళ్ళ తర్వాత కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు..పలకరింపుల తో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. పాఠశాల డైరెక్టర్ మాసాడి శ్రీదేవి శ్రీ రాములు, ఆనాటి గురువులు హెచ ఎం షఫి, మెకార్తి తిరుపతి, ప్రసాద్, రాయలింగు, పెంటయ్య, బాణయ్య లకు శాలువతో సన్మానించిగురువుల ఆశీస్సులు తీసుకున్నారు. అప్పట్లో జరిగిన సన్నివేశాలను గుర్తుచేస్తూ నేమరు వేసుకున్నారు. ప్రతి ఒక్కరూ వివిధ రంగాల్లో స్థిరపడి ఉ న్నామని దీనికి కారణం ఆరోజుల్లో గురువులు నేర్పిన చదువు క్రమశిక్షణే అని కొనియాడారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

# విహారయాత్రలు, శుభకార్యాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు



ఆసిఫాబాద్, నవంబర్3,(వుదయం ప్రతినిధి) : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, గమ్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకోవచ్చని, కార్తిక మాసం పురస్కరించుకొని విహారయాత్రలు, వివాహాది శు భకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేటు వాహనాల్లో ప్రయాణం సురక్షితం కాదని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ఎంతో అనుభవం కలిగిన డ్రైవర్లు తరచు వాహనాలను ఎలాంటి ప్రమాదాల గురికాకుండా తిప్పుతారన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా ప్రయివేట్ వాహనాలను కాకుండా ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకువెళ్లచ్చని కోరారు. అందరికీ అనుగుణంగా సరసమైన ధరలకు సంస్థ నిర్ణయించిన రేట్లకే బస్సులను అద్దెకి ఇవ్వడం జరుగుతుందన్నారు. డిపో పరిది లోని ప్రయాణికులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆశాభ వం వ్యక్తం చేశారు. మరింత సమాచా 9959226006, 9441596246,9440464035 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, ఉద్యోగులు , పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ .. ఒకరు మృతి ఇద్దరికి గాయాలు.

## ఒకరి పరిస్థితి విషమం... ఆసుపత్రికి తరలింపు.





కాగజ్ నగర్,నవంబర్3,(వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని వేంపల్లి ప్రధాన రహదారి పై రెండు బైకులు ఢీకొని ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ శంకర్ మృతి చెందగా మరో ఇద్దరు యువకులకు గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సిర్పూర్ మండలం హుడికిలి చెక్ పోస్ట్ వద్ద విధులు ముగించుకొని కాగజ్ నగర్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలోనే కాగజ్ నగర్ నుండి సిర్పూర్ వైపు వెళు తున్న మరో బైక్ ఎదురుగా వచ్చి ఢీకొని హెడ్ కానిస్టేబుల్ మృతిచెందగా పారిగాం గ్రామానికి చెందిన శ్రీకాంత్, సిర్పూర్ మండలానికి చెందిన నిఖిల్ అనే ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు యువకులను కాగజ్ నగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా సిర్పూర్ మండలానికి చెందిన నిఖిల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సిర్పూర్ టీఎస్ఐఐ కమలాకర్ పరిశీలించినట్లు తెలిపారు.

# టిటిడి బోర్డు మెంబర్ గా నియామకమైన జనసేన ఉపాధ్యక్షులు బొంగునూరు మహేందర్ రెడ్డి.

## శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ శివకోటి యాదవ్ మరియు జనసేన నేతలు.



నిజాంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3. జనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణకు చెందిన మహేందర్ రెడ్డికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో మెంబర్ గా అవకాశం కల్పించడం తెలంగాణకు గర్వకారణం మరియు తెలంగాణ ప్రాంతంపై ఉన్న పవన్ కళ్యాణ్ ప్రేమకు నిదర్శనం అని నర్సంపేట ఇంచార్జ్ జనసేన నేత శివ కోటి యాదవ్ తెలిపారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి ని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ మేరుగు శివకోటి యాదవ్, తదితర నాయకులతో హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీ రాజ్, రొడ్డ శ్రీకాంత్, గాండ్ల అరుణ్, పప్పు రాకేష్, చతరాశి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు

## – ఉత్సవ కమిటీ చైర్మన్ మరుపల్లి రవి



వరంగల్ వెస్ట్, నవంబర్ 03(వుదయం విలేకరి) : నరకాసుర ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశానికి కమిటీ చైర్మన్ మరుపల రవి హాజరై మాట్లాడుతూ పురాణముల ఆధారంగా జరిగిన అనేక సంఘటనలను నేటి తరానికి తెలియజేయడానికి ముఖ్యంగా యువతరం ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి, నరకాసుర వధ, ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఆదివారం రోజున మరుపల్ల రవి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ,

దాతలు అందించిన సహాయ సహకారలతోను, కార్యవర్గ సభ్యుల సమిష్టి కృషితో ఉత్సవాన్ని వైభవో పేతంగా నిర్వహించడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమ విజయానికి, ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం అందింపజేసిన, అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ మురళీదర్ గారికి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, పోలీస్ కమిషనర్,జిల్లా కలెక్టర్, మహానగరపాలక సంస్థ కమిషనర్, పోలీస్ శాఖ సిబ్బందికి, కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం జరిగిన ఆదాయ వ్యయములు పరిశీలించి,

ఆదాయం 462000=00. ఖర్చులు 762744=00. లోటు 3,00744=00 రూపాయలను ఏకగ్రీవంగా ఆమోదించడమైనది ఇట్టి కార్యక్రమంలో నరకాసుర వద ఉతవ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, కోశాధికారి కనుకుంట్ల రవి, సహాయ కార్యదర్శి ఆవు నూరి రామ్మూర్తి, కార్య నిర్వాహక కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు గౌడ రాము, కుండే రాజు, కార్యవర్గ సభ్యులు అన్న కుమారస్వామి, మరుపల్ల శివ, కొమ్ము రాజు, మంద పవన్, దాసరి రాజు లు ఉన్నారు

## సిఎం పర్యటన కొరకై హెలిప్యాడ్ ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య



యాదాద్రి భువనగిరి / అక్టోబర్ వుదయం ప్రతినిధి : ఈనెల 8వ తేదీన సిఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య పరిశీలించారు.

## చశ్రీత్ పూజ స్టోర్ ను ప్రారంభించిన మేయర్...




కుత్బుల్లాపూర్, నవంబర్ 3,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద స్థానిక నాయకులు ఎల్ఐసి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చశ్రీత్ పూజా స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటేష్, బట్ట మురళీ, లడ్డా, గోల్కొండ శ్రీను, గణేష్, ప్రశాంత్, రమేష్, సురేష్, రవి స్వామి, మోహన్ రావు, రాములు, ఆనంద్, స్థానిక డివిజన్ నాయకులు, స్థానిక నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకబత్తిని రఘుపతి కుటుంబానికి గ్రామ ఎలక్ట్రీషన్ సంఘం చేయూత.



బయ్యారం ,నవంబర్03(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఇటీవల మరణించిన చిలకబత్తిని రఘుపతి వారి కుటుంబాన్ని పరామర్శించిన కొత్తపేట గంధంపల్లి గ్రామ ఎలక్ట్రిషన్ సంఘం సభ్యులు రఘుపతి పవిత్రాత్మ కు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి కొత్తపేట గంధం పల్లి గ్రామ ఎలక్ట్రిషన్ యునియన్ తరుపున 20000 ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దేశిని రాంబాబు, పుల్లూరి సుధాకర్, వెంకటేశ్వర్లు, దార రఘుపతి, జగన్, సతీష్, రమేష్, ప్రసాద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీల అభివృద్ధి...

### : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 3,(వుదయం ప్రతినిధి ),దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డ్ లో దాదాపు కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబడి బుచ్చి రెడ్డి, శంభీపూర్ కృష్ణ, మురళీ యాదవ్, సింహపురి కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీవర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులందరిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలి...

### ఏఐటియుసి మున్సిపల్ సంగం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు కే రవిచందర్ వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్



మెట్ పల్లి నవంబర్ 3 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మున్సిపాలిటీలో తేదీ 3 11 2024 ఆదివారం మహాజన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాలుగో మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభకు మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి లు హాజరై ప్రసంగించారు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వలన్నారు కార్మిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులందరినీ తక్షణమే పర్మనెంట్ చేయాలని కార్మికులకు తక్షణమే పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు జగిత్యాల జిల్లాలో వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు ఈఎస్ఐ డిస్పెన్సరీ తక్షణమే ఏర్పాటు చేయాలి అధికారులు తెలంగాణ రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే పదవి విరమణ పొందిన జీ గంగమ్మ కు రాష్ట్ర నాయకులు సన్మానించారు అనంతరం మెట్ పల్లి మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది 28 మంది కౌన్సిల్ సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షులు బి మధురమ్మ సలహాదారులు హుస్సేన్ అధ్యక్షులు బి లక్ష్మణ్ కార్యనిర్వాక అధ్యక్షులు ఎల్ మహేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఎల్ సంజీవ డి తిరుపతమ్మ ప్రధాన కార్యదర్శి టి నవీన్ సహాయ కార్యదర్శులుగా ఎల్.మహేష్ బి నర్సయ్య డి లక్ష్మి ఆర్గనైజర్ సెక్రెటరీలు యు శ్రీను జై సాయిలు కోశాధికారి ఎల్ శ్రీకాంత్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆరుగురుని ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత ఎల్ శ్రీకాంత్ వ్యవహరించారు ఈ కమిటీని రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఏనుకున్న కమిటీని ప్రకటిచడం జరిగింది ఈకార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీలో నూతన బాధ్యతలు



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 3, (వుదయం) ప్రతినిధి,శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీకి రామిడి తిరుపతిరెడ్డి చైర్మన్ గా, సబ్బని రాజమల్లును వైస్ చైర్మన్ గా నియమించారు. ఈ కార్యక్రమం శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య మరియు మాజీ ఎంపీపీ గోపగాని సారన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ సభ్యులందరూ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, తన నియామకానికి సహాయపడిన వారు, రైతుల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఏఎస్ఐ ని సన్మానించిన మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్



జన్నారం,నవంబర్ 3(వుదయం విలేఖరి) జన్నారం మండలం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ఏఎస్ఐ దంపతులను సన్మానించారు. జన్నారం మండలానికి చెందిన అజ్మీర పున్నం చందు దండేపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ అక్టోబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందాడు. ఈ సందర్భంగా ఆదివారం రోజున జన్నారం పట్టణంలోని స్థానిక జ్యోతి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్,డాక్టర్ లక్ష్మణ్ రావు లు హాజరై పున్నం చందు దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి తన శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాలకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

### . జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( వుదయం ):జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 296 బీసీ కళాశాల వసతి గృహాలు 321 గురుకులాలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని %దీజ% సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్లల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీల పెంపుపై కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్ల తమ నిరంతర పోరాటం తర్వాత మెస్ చార్జీలను పెంచడం ద్వారా సుమారు 8.60 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు నిర్ణయించేందుకు ఏర్పాటు చేసిన %దీజ% కమిషన్ అందించే నివేదికకు ఆధారంగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో "ప్రత్యేక డెడికేషన్ కమిషన్" ఏర్పాటు చేసి రిజర్వేషన్లు వెంటనే ఖరారు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. మరియు రాష్ట్రంలో హాస్టల్లో గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచడం హర్షణీయమని ముఖ్యమంత్రి గారికి, ఉపముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అయితే మెస్ చార్జీలు పెంచడం వల్ల రాష్ట్రంలోని 8 లక్షల 60 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుంచి 2100, గురుకుల హాస్టళ్లలో 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 950 నుంచి 1330, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 1100 నుంచి 1540కి పెంచడంతోపాటు కాస్మోటిక్ ఛార్జీలు పెంచారన్నారు. అయితే పెంచిన ధరల ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలన్నారు. అలాగే రాష్ట్రంలోని 295 బీసీ కాలేజీ హాస్టళ్లు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, కాలేజీ విద్యార్థులకు నెలకు 500 చొప్పున పాకెట్ మనీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్,

బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగిశెట్టి గోపాల్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కోదాడ టౌన్ నవంబర్ 3(వుదయం) కోదాడ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం ఆసుపత్రి.లో గోపాల్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులకు గోపాల్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మోతె మండల నాయకుడు వెంకటేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, ఎం.డీ.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, సురేష్ జానీ, గొర్రె రాజేష్, చలిగంటి వెంకట్, షేక్ మీరా, సంగిశెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## రక్త హీనత పై విద్యార్థులకు అవగాహన సదస్సు




కోదాడ టౌన్ నవంబర్ 3(వుదయం ) కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం రక్త హీనత,కౌమార దశ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రమీల పాల్గొని మాట్లాడుతూ నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా చాలామంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని, స్త్రీలలో ఎక్కువగా ఈ రక్తహీనత సమస్య ఉందని, హిమోగ్లోబిన్ తక్కువగా తయారు కావడం వల్ల, ఎర్ర రక్తకణాల సంఖ్య తగ్గటంతో రక్త హీనత సమస్య వస్తుందని, రక్తహీనతతో బాధపడుతున్న వారి శరీరంలోని అవయవాలు సరిగా పని చేయకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. దీని నివారణకు ప్రతి ఒక్కరు రోజువారి ఆహారంలో అన్ని రకాల పండ్లు, తాజా కూరగాయలు,ఆకుకూరలు తీసుకోవాలని విటమిన్ సి అధికంగా ఉండే ఉసిరికాయలు, సిట్రస్ పండ్లు, టమాట, ఖర్జూరం, బెల్లం,నల్ల నువ్వులు,జీడిపప్పు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ, గమనం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధురాలు అంకతి అనసూయ, హ్యూమానిటీస్ విభాగాధిపతి రమేష్, అధ్యాపకులు నరసింహారావు, అబ్దుల్ మన్నంన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న అందుకున్న కిషన్ రెడ్డి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందరరెడ్డిచే అవార్డుల ప్రధానం

### జగిత్యాల జిల్లాకు 6 గురికి ప్రధానం



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( వుదయం ):అంజలీ మీడియా గ్రూపు ,అందరి టీవీ 10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ నంది పురస్కారాల పేరిట అవార్డులను పలు రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రధానం చేశారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కి జాతీయ సేవా రత్న, బుగ్గారం కు చెందిన డాక్టర్ నక్క రాజుకు కాకతీయ మహానంది, జాతీయ సేవా రత్న, ట్రాక్ సింగర్ గా మాన్యం రవికుమార్ కు కాకతీయ నంది, గాండ్ల మధురిమకు జాతీయ సేవా రత్న, పడాల మమతకు కాకతీయ నంది, చింత సుధీర్ కు కాకతీయ నంది,, కోరుట్ల గణేష్ కు జాతీయ సేవా రత్న లు అవార్డులు అందుకున్నారు. హన్మకొండలోని నెరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో అంజలీ మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జంగా రఘువీర్ గౌడ్,కూచన నాగ జ్యోతి,బాబా మియా, నక్క జితేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు సహకరించాలి...

### టీబీసీ జేఏసీ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్

కోరుట్ల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ఈ నెల 6 నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ కుల గణన సర్వే కు రాజకీయాల కతీతంగా అన్ని పార్టీలు బీసీ కుల సంఘాలు సహకరించాలని టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కోరారు ఆదివారం జిల్లా కేంద్రంలో టీబీసీ జేఏసీ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే పై అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలు గురుకులాల్లో డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంపు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 10 రోజుల పాటు బీసీ వర్గాల అభ్యున్నతి కోసం కొనసాగనున్న కుటుంబ సర్వే లో సర్వే చేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి సహకరించి కుటుంబం కు సంబంధించిన వివరాలు ఎలా అందజేయాలో వివరించారు సర్వే లో 59 ప్రధాన 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయన్నారు ఆధార్ కార్డు రైతులయితే ధరణి పాస్ బుక్కు స్థిరాస్తి చరాస్తి వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు సర్వేలో కుటుంబీకుల ఫోటోలు తీయరని ఎలాంటి పత్రాలు తీసుకోరని కుటుంబ యజమాని ఉండి అందరి వివరాలు చెబితే సరిపోతుందని కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన అవసరం లేదన్నారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండ లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్మల ప్రకాష్ రావు. జిల్లా కార్యదర్శి ములస్తం శివప్రసాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగరావు జగిత్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



రాయపర్తి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి ): మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదే వివహమహోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ని హెలిపాడ్ వద్ద సహచర ఎమ్మెల్యే లతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి కలిసి స్వాగతం పలికారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, సిరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, ఇల్లంద మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఐరెడ్డి నర్సింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( వుదయం ):జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సి బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ఈ చార్జీలు ఈ నెల 1 నుండి అమలులోకి వచ్చాయని తెలిపారు. పెరిగిన చార్జెస్ కి అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లితండ్రుల నుండి సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, లక్ష్మీ నర్సయ్య, సభ్యులు భాగ్య, లాస్య, స్వప్న, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి సహపంక్తి భోజనం చేసారు.

# సీఎం ,టీపీసీసీ చీఫ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





రాయపర్తి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ బంజారాహిల్స్ లో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలో సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉల్లెంగల నర్సయ్య, కందుకూరి కృష్ణ, ఐరెడ్డి ఎల్లారెడ్డి, చిర్ర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే



నర్సాపూర్ అక్టోబర్ 3 (వుదయం ప్రతినిధి )మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ కి చెందిన 'పంబాల కిష్టయ్య 'అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి,కౌన్సిలర్ సరిత ఆంజనేయులు గౌడ్, సత్యం గౌడ్, ప్రసాద్, సూరారం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే







పినపాక నియోజకవర్గం ,నవంబర్03(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పొట్లపల్లి గ్రామపంచాయితీ లో విద్య వైద్యం ఇరిగేషన్ ఫారెస్ట్ ఎలక్ట్రికల్ అగ్రికల్చర్ రెవిన్యూ ఇలా అన్ని శాఖల అధికారులతో ప్రజల సమస్యల ను తెలుసుకుని ఆయా శాఖల అధికారులకు సంబందించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి కావలసిన నిధులు లిసీఎం రేవంత్ రెడ్డిలి దృష్టికి తీసుకు వెళ్లాననిపలు అభివృద్ధి కార్యక్రమాలకు సానుకూలత వ్యక్తం చేశారని నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సంక్షేమ పథకాలు నేరుగా పేదలకే చేరుతాయని ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలని ఇందిరమ్మ ఇల్లు విషయంలో దళారుల మాటలు నమ్మొద్దని పారదర్మకంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలియజేశారు గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాధంకాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# గౌతమేశ్వరాలయంలో ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



బెల్లంపల్లి, నవంబర్03 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలోని గౌతమేశ్వరాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా ప్రారంభించారు. మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాతల సహాయ సహకారంతో ఆదివారం ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు నవగ్రహ విగ్రహాలను పూల మంత్ర జలాధివాసం, హెూమ మంటప ప్రవేశ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను నవగ్రహ విగ్రహ ప్రతిష్టాచార్యులు సీతారాం శర్మ, గడియారం బాలాజీ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారంరోజున నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంతో పాటు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఫౌండర్ శ్రీదేవి, పడకంటి శ్రీనివాస్, కేశెట్టి వంశీకృష్ణ, నకిరే కొమ్ముల రాజేంద్రప్రసాద్, సిరిపురం రాజేష్, ముక్త శ్రీనివాస్, కటకం హరీష్, మాదంశెట్టి సత్యనారాయణ, చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్, రాచర్ల చంద్రశేఖర్, పుల్లూరి బాలమోహన్, కొంకుముట్టి వెంకటేశ్వర్లుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ దిమ్మెలు మరమ్మతులు చేయండి





భద్రాచలం ,నవంబర్03(వుదయం ప్రతినిధి): భద్రాచలం నడిబొడ్డున అంబేద్కర్ రోడ్డు విగ్రహం చుట్టూ కూలిపోతున్న దిమ్మలు పట్టించుకోని అధికారులు, ప్రజాసంఘాల నేతలు. అంటూ పలువురు విమర్శల వర్షం కురిపిస్తూ ఉన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నడిబొడ్డున నిత్యం ట్రాఫిక్కు కొనసాగే అంబేద్కర్ సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న దిమ్మెలు దినావ స్థితిలో ఉన్నాయి. కానీ వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు వాటిని మరమ్మతులు చేయడానికి ముందుకు రావడం లేదు.ఏ చిన్న సమస్య వచ్చినా అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి తమ సమస్యలు పరిష్కారం చేయాలని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అనేక సంఘాలవారు అనేకమంది నాయకులు ఆయనకు పూలమాలలు వేసే నివాళులర్పిస్తూ ఆయన సాక్షిగా సమస్యలను వెల్లడి చేస్తూ ఉంటారు.నిత్యం ఏదో ఒక సందర్భంలో అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి పూలమాలలు వేసి వెళ్ళిపోతూ ఉంటారు కానీ ఆ చుట్టూ ఉన్న దిమ్మలు పగిలిపోయి చిందరవందరగా ఆ ప్రదేశాలు మొత్తం ఉన్నాయి వాటిని మాత్రం ఎవరూ పట్టించుకోడు లేరు ఇంత పెద్ద భద్రాచలంలో అధికారులు ఉన్నారు అంబేద్కర్ సెంటరు అనే పేరును కూడా ఆయనకు అందజేశారు కానీ ఆయన విగ్రహం చుట్టూ ఉన్నటువంటి ప్రదేశాలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు మరియు మరమ్మతులు కూడా చేయడం లేదు.మనకు ఆదర్శవంతుడు మన రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర అమోఘమైనది. అలాంటి నేత విగ్రహం భద్రాచలంలో ఉండటం ఎంతో హర్షినియం. కానీ ఆయన విగ్రహం చుట్టూ ఉన్నటువంటి ప్రదేశాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి వాటిని ఇకనైనా సుందరీకరణ చేయాలని పలువురు కోరుతున్నారు.ఆయన విగ్రహానికి అధికారులు ప్రజాసంఘాలు రాజకీయ నేతలు విచ్చేసి కేవలం పూలదండలు వేసి నివాళులర్పించడమే కాకుండా ఆయన చుట్టూ ఉన్నటువంటి ప్రదేశాలను సుందరీకరణ చేసి మంచి విద్యుత్తు అలంకరణతో అంబేద్కర్ సెంటర్ రింగును మార్పులుచేయాలని, అందంగా అందమైన మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

ఏది ఏమైనా మన భద్రాచలంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సెంటర్ అంబేద్కర్ సెంటర్ కాబట్టి ఆ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ఉండటం ఎంతో అదృష్టం కాబట్టి ఆ విగ్రహ ప్రాంతాన్ని వెంటనే మరమ్మతులు చేసి సుందరీకరణ పనులు చేపట్టాలని పలువురు ఆశిస్తున్నారు

# పేదల ఆకలి తీరుస్తున్న అమ్మ ఒడి



బెల్లంపల్లి, నవంబర్03 (వుదయం ప్రతినిధి) అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం పట్టణ ప్రజలకే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలకు ఆకలి తురుస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించి అప్పటి నుండి బెల్లంపల్లి పట్టణంలో 292 వారాలుగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు.దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నృత్య కళసమాఖ్య అద్యక్షులు రాకం సంతోష్, సినియర్ డాన్స్ మాస్టర్స్ అడ్డగూరి లక్ష్మణ్, వెల్పుల రమేష్, అడ్డూరి గిరి అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నెవరం తిరుమల చారి, సిద్దమల్ల రఘు,బొమ్మకంటి బాలకృష్ణ, హనుమాండ్ల నారాయణ, చెందుపట్ల లింగమూర్తి, యం డి యాసన్, వేండి పెల్లి రమేష్,పెనుగొండ శ్రీధర్, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( వుదయం ):జగిత్యాల పట్టణంలోని వికెబి గార్డెన్ లో ఆదివారం శారద విద్యానిలయం ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముప్పై సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఇరవై మంది ఉపాధ్యాయులను శాలువా....మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డల కిరణ్, సిరిపురం శ్రీనివాస్, పెండెం మహేందర్, లవంగ రాజేందర్, మోగులోజి ప్రవీణ్, రాచర్ల భూషణ్, చంద శ్రీనివాస్, రాగిల్ల వెంకటేష్, తిరుపతి, అజిత్, కడకుంట్ల జగదీశ్వర్, కరబూజ రవీందర్, దొంతుల ప్రవీణ్, బోగ ప్రవీణ్, కట్లకుంట శంకర్, ముల్క శైలజ, అంబటి మాధవి, శిరిష, శశికళ, సూచిత్ర, రోజ పాల్గొన్నారు.

# జువ్వాడి సూర్యరావు భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కొప్పుల



ధర్మపురి, నవంబర్ 03(వుదయం విలేఖరి):ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మెన్, మాజీ వైస్ ఎంపీపీ, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జువ్వాడి సూర్య రావు అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి స్వగ్రామం తిమ్మాపూర్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా వారి వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు,జెడ్పి మాజీ చైర్ పర్సన్ దావ వసంత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

## : సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం




కుత్బుల్లాపూర్, నవంబర్ 3,(వుదయం ప్రతినిధి ),సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కూకట్పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్, మేడ్చల్, మండలాల శాఖ కార్యదర్శుల సమావేశం ప్రగతినగర్ సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి సత్యం కార్యవర్గ సభ్యులు సిహెచ్ కృష్ణారావు జిల్లా కమిటీ సభ్యులు ప్రగతి నగర్ కార్పొరేటర్ బి. వెంకటరామయ్య, ఎం. శంకర్, ఐ.రాజశేఖర్, కే.లక్ష్మణ్, నరేష్ దుండిగల్ కార్యదర్శి బి.లింగస్వామి పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సిపిఎం ప్రజా పోరాటాలను నిరంతరం కొనసాగిస్తూ వాటి సమస్యల పరిష్కారానికి గత మూడు సంవత్సరాల కాలంలో అనేక ఉద్యమాలు పోరాటాలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కొనసాగించామని డంపింగ్ యార్డ్ సమస్య, కార్మికుల వేతనాల సమస్య, ఆశ అంగన్వాడి మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిత్యం ఉద్యమాలు చేశామని అలాగే అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని, స్థానిక సమస్యలపై మంచినీళ్లు, రోడ్లు, డ్రైనేజీ వీధిలైట్లు, స్మశానవాటికలు తదితర సమస్యలపై పోరాటాలు చేసి కొన్నిటిని సాధించుకున్నామని రాబోయే మూడు సంవత్సరాల్లో మిగతా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై పోరాటాల ఉద్యమాలు చేసి వాటిని సాధించుకోవాలని పార్టీని ఈ జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో విస్తరించాలని ప్రజా సంబంధాలను పెంచుకోవాలని పార్టీ నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు. డిసెంబర్ 7- 8న జిల్లా మహాసభలు ప్రగతి నగర్ లో లీలా సుందరయ్య హాల్లో జరుగుతాయని వాటి జయప్రదానికై నాయకులు కార్యకర్తలు అవిశ్రామంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల జయప్రదానికై జిల్లా ప్రజలందరూ సహకరించి తమ హార్దిక, ఆర్థిక, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి మండల నాయకులు ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, సూర్య ప్రకాష్,

ఎన్. బాల పీరు, కూకట్పల్లి మండల్ నాయకులు వి శివప్రసాద్, పి ధర్మారావు ఎల్.డి.ప్రసాద్ ఏ రంగారెడ్డి ఎం నరసింహ, బాలనగర్ మండల నాయకులు చైతన్య కార్తీక్ పి శంకర్, ఏ.విజయ, కుత్బుల్లాపూర్ మండల నాయకులు పి.అంజయ్య, లక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



కాసిపేట నవంబర్ 3 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని తెలంగణ ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పాఠశాల క్రీడా సామఖ్య (ఎస్ జి ఎఫ్ ) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఆసిఫాబాద్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన అండర్-19 నెట్ బాల్ బాస్కెట్ బాల్ పోటీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీఈసీ విద్యార్థి కే.కృష్ణ , అండర్-19 ఖోఖో పోటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థి పి.ప్రశాంత్, ఖోఖో బాలికల అండర్-19 విభాగంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ ఎస్.శిరీష లు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు పలువురు అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని కోరారు

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర .. భంగం వాటిల్లితే తెలంగాణా ఉద్యమ తరహాలో ప్రతిఘటిస్తాం.. ఓసి సంఘాల ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు .

కరీంనగర్,నవంబర్03(వుదయం ప్రతినిధి ):ఓసీల్లోని ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ప్రస్తుతం అమలులో ఉన్న పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయించేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు.ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణా ఉద్యమ తరహాలో ప్రతిఘటించి ప్రభుత్వాలను స్తంభింప జేస్తామని హెచ్చరించారు. ఆదివారం నగరంలో జరిగిన ఓసి సంఘాల ఐకాస సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అగ్రవర్ణ పేదలకు న్యాయం చేయాలని ఓసి సంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా చేసిన అలుపెరుగని అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల పేదలకు విద్యా, ఉద్యోగ,ఉపాధి రంగాల్లో పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు.తెలంగాణా రాష్ట్రంలో ఈ రిజర్వేషన్ల అమలుకు రెండేళ్లపాటు జరిగిన సుదీర్ఘ ఉద్యమం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తుంటే సహించలేని కొందరు ఇట్టి రిజర్వేషన్ల రద్దుకు కుట్రలు పన్ని , ప్రకటనలు చేస్తూ వినతి పత్రాలు ఇచ్చి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఓసిల రిజర్వేషన్ల అమలు తీరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని రామారావు డిమాండ్ చేశారు.కుహనా శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు సంఘటితంగా ఎదుర్కొనేందుకు ఓసీ సంఘాలన్నీ మరో పోరాటానికి సిద్దమవుతున్నాయని త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు .తాము ఎవరికి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాల్లోని పేదలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలన్నదే తమ ధ్యేయమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఓసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, చైర్మన్ తో పాటు పాలకవర్గాలను నియమించాలని పోలాడి రామారావు కోరారు .ఈ కార్యక్రమంలో ఓసీ ఐకాస రాష్ట్ర, వివిధ జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.





భూపాలపల్లి ,నవంబర్03(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్లపల్లి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూరైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మొగుళ్లపల్లి మండల పరిధిలోని రంగాపురం, ఇస్సిపేట, మొగుళ్లపల్లి, ముల్కలపల్లి, కొర్కిశాల, మొట్లపల్లి, మెట్టుపల్లిప్రాథమిక వ్యవసాయ సహకార లిమిటెడ్ - మొగుళ్లపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౌ% రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం మొగుళ్లపల్లిలో రేపటి నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా సాగే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడితో పాటు పీఏసీఎస్ చైర్మన్, చిట్యాల ఏయంసీ చైర్మన్, డైరెక్టర్లు మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, ఎమ్మార్వో, యంపీడీవో, యంఏవో, ఏఈవో మరియు ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

# వైఎస్ఆర్ సహకారంతో మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : అక్టోబర్ వుదయం ప్రతినిధి : మండల కేంద్రానికి చెందిన బావండ్లపల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి 50 కిలోల బియ్యని మోటకొండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందేర్, జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథ రాజు గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ వార్డు సభ్యులు కొల్లూరి మహేందర్మొగిలిపాక ఎల్లయ్య బొట్ల నాగులు,నల్ల మల్లేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్ రేగు రమేష్ భూమాండ్ల బంగారి పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**తేమశాతంతో కొనుగోలు ధాన్యాన్ని అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి**

**ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేసినట్లయితే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**









నల్లగొండ నవంబర్ 03(వుదయం ప్రతినిధి): తేమ శాతం 17 కు మించకుండా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని అదేరోజు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం రాత్రి కురిసిన వర్షం వల్ల నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పొనుగోడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిందని తెలియగా ఆదివారం ఆమె పొనుగోడు దాన్ని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఒకవేళ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా, ఎత్తు ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లయితే కొనుగోలు కేంద్రంలోకి వర్షానికి నీరు రాకుండా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు తేమశాతాన్ని నమోదు చేయాలని, రిజిస్టర్ లను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాలలో లారీలు సరిగా ఏర్పాటు చేయనట్లయితే కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# జువ్వాడి సూర్యారావు సేవలు చరిత్రలో చిరస్మరణీయం

## అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





ధర్మపురి,నవంబర్ 3 (వుదయం విలేఖరి):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ జువ్వాడి సూర్యరావు అందించిన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.అనారోగ్యంతో మృతి చెందిన సూర్యారావు భౌతిక కాయం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోనీ వారి స్వగృహనికి తీసుకు రాగా ఆదివారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి.కృష్ణా రావు లు సూర్యరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం నిర్వహించిన అంతిమ యాత్ర దహన సంస్కారాల్లో పాల్గొన్నారు.

వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదిత రులు ఉన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు వాసు జన్మదిన వేడుకలు...




కుత్బుల్లాపూర్, నవంబర్ 3,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వారిని గజ పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ లోని ఆశ్రయ వృద్ధాశ్రములో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేయగా ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వాసుతో కలిసి వృద్ధులకు అల్పాహారం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి సూర్యారావు సేవలు చరిత్రలో చిరస్మరణీయం

**అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



ధర్మపురి,నవంబర్ 3 (తెలంగాణ కిరణం విలేఖరి):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ జువ్వాడి సూర్యారావు అందించిన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.అనారోగ్యంతో మృతి చెందిన సూర్యారావు భౌతిక కాయం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోనీ వారి స్వగృహనికి తీసుకు రాగా ఆదివారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి.కృష్ణా రావు లు సూర్యరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం నిర్వహించిన అంతిమ యాత్ర దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదిత రులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**-ధర్మపురి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక**

**-నియోజకవర్గ అధ్యక్షుడిగా కస్తూరి ప్రవీణ్**



ధర్మపురి,నవంబర్03(వుదయం విలేఖరి): నియోజకవర్గ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల , సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ధర్మపురి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులు కస్తూరి ప్రవీణ్ అన్నారు. ఆదివారం ధర్మపురి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్ లో ధర్మపురి నియోజకవర్గ మెయిన్ స్ట్రీమ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ధర్మపురి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా నియోజక వర్గ అధ్యక్షుడిగా కస్తూరి ప్రవీణ్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యదర్శిగా, లింగంపల్లి రమేష్ హెచ్ఎం టీవీ ఉపాధ్యక్షుడిగా రాజ్ వినోద్, జీ న్యూస్ తెలుగు కోశాధి కారిగా, కర్ణాల నాగరాజు ఎన్టీవీ, గౌరవ అధ్యక్షుడిగా స్థంబంకాడి శ్రీనివాస్ టిన్యూస్,ముఖ్య సలహాదారులుగాఉత్తెం పెద్దన్న బిగ్ టీవీ,వడ్లూరి రవీందర్ టీవీ5 లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ ఈటీవీ రాజేందర్ వి6 న్యూస్, ముత్తినేని శ్రీనివాస్ బీ.ఆర్.కె న్యూస్,అంజి మైత్రి ఛానల్, ప్రశాంత్ ఎస్6 న్యూస్, గాండ్ల స్వామి 6టీవీ, చంద్రమౌళి 10టీవీ,జి స్వామి టీవీ9 , శ్రావణ్ శ్వేతా ఎస్.ఎస్.సి ఛానల్ ,ఆర్. శ్రీనివాస్ రాజ్ న్యూస్ లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

# పంచాయతీ, గ్రంథాలయ కార్యాలయ నిర్మాణానికి స్థల విరాలానికి హామీ



కోదాడ రూరల్ నవంబర్ 3(వుదయం )కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు లో గ్రామపంచాయతీ, గ్రంథాలయ నిర్మాణానికి 200 గజాల స్థలాన్ని మాజీ డి సీ సీ బి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం గుడిబండలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు సన్మాన కార్యక్రమం సందర్భంగా తన గ్రామ అభివృద్ధి కొరకు తల్లిదండ్రులు సుబ్బారావు లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఈ ప్రకటన చేశారు . మంచి ఆలోచనలు కేవలం ఉత్తములకు మాత్రమే వస్తాయని పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం

ఖమ్మం నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):నగరంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన యరకల రామయ్య ద్వితీయ కుమారుని వివాహానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం

**సింగిల్ బిండ చైర్మన్ భాస్కర్ రావు**



వెల్దండ నవంబర్ 3 (వుద యం ప్రతినిధి ప్రభుత్వం) మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన కుమ్మగోని శివ గౌడ్ ఇటీవలే మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు అదేవిధంగా పోచమ్మ గడ్డ తండా చెందిన వడ్త్యావత్ బాలు నాయక్ తనయుడు పవన్ కుమార్ నాయక్ గత రెండు రోజుల కిందట చికిత్స పొందుతూ మరణించారు. ఆయన కుటుంబాన్ని భాస్కర్ రావు పరామర్శించారు ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ సాయికుమార్ తదితరులు ఉన్నారు

# చక్కని ఆరోగ్యం

## హ్యాండ్వాష్ లేకపోతే?



కరోనా వచ్చిన తర్వాత అందరూ తప్పకుండా హ్యాండ్ వాష్ వాడుతున్నారు. పరిశుభ్రతపై కూడా చాలామందికి కాస్త శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఇప్పుడనే కాదు ఎప్పుడైనా ఇలా పరిశుభ్రంగా ఉండడం మన ఆరోగ్యానికి చాలా మంచిది. ఏదైనా తినాలన్నా... బయటికి వెళ్లి వచ్చినప్పుడైనా... చేతులు కడుక్కోవడం మంచిది. ఎందుకంటే మనకు తెలియని ఎన్నో సూక్ష్మక్రిములు మన చేతులపై ఉంటాయి. చేతులను శుభ్రం చేసుకోవడం వల్ల బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు తొలగి పోయి ఎన్నో రకాల రోగాలు రాకుండా జాగ్రత్త పడొచ్చు.అయితే కొన్ని సందర్భాల్లో హ్యాండ్ వాష్ అందుబాటులో ఉండదు. చేతులు కేవలం హ్యాండ్ వాష్‌తోనే శుభ్రం చేసుకోవాలని ఏమీ లేదు. ఇంట్లో ఉన్న వస్తువులతోనే శుభ్రం చేసుకోవచ్చు. నీటిలో కాస్త ఉప్పువేసి చేతులను క్లీన్ చేసుకోవచ్చు. కొన్ని నీటిని వేడిచేసి అందులో లవంగాలు వేసి మరిగించి ఆ నీటితో చేతులను క్లీన్ చేసుకోండి. లవంగాలలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు మీ చేతులను శుభ్రం చేస్తాయి.

## హుషారుగా ఉంటే జ్ఞాపకశక్తి తగ్గదు!



వృద్ధాప్యంలో అడుగుపెట్టగానే చాలామందిలో జ్ఞాపకశక్తి తగ్గిపోవడం చూస్తుంటాం. అయితే ఎప్పుడూ హుషారుగా, చలాకీగా ఉండేవారు మలివయసులో జ్ఞాపకశక్తి కోల్పోయే అవకాశాలు చాలా తక్కువ అంటున్నారు అమెరికాలో ఇల్లినాయిస్‌లోని నార్త్‌వెస్ట్ యూనివర్సిటీ పరిశోధకులు. 'సైకలాజికల్ సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ఏం చెబుతుందంటే.... ఎల్లప్పుడూ ఉత్సాహంగా, హుషారుగా పాజిటివ్ ఎఫెక్ట్‌తో ఉండేవారిలో వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తి పరమైన సమస్యలు తక్కువట. పరిశోధకులు తమ అధ్యయనంలో భాగంగా అమెరికాలో జాతీయ సర్వేలో మూడు పర్యాయాలు మధ్యవయస్కులు, వృద్ధులైన 991 మందిని పరిశీలించారు. అధ్యయనంలో భాగంగా వారందరూ గత నెల రోజుల్లో తాము అనుభవించిన పాజిటివ్ ఎఫెక్ట్స్‌ను రిపోర్ట్ చేశారు. చివరి రెండు విశ్లేషణల్లో వారికి జ్ఞాపకశక్తి సామర్థ్య పరీక్ష నిర్వహించారు. వారికి కొన్ని పదాలను చెప్పి, వాటిని వెంటనే, 15 నిమిషాల తరువాత చెప్పాలని అడిగారు. అదేసమయంలో పాజిటివ్ ఎఫెక్ట్, జ్ఞాపకశక్తి తగ్గడం, వయసు, లింగం, విద్య, ఆందోళన మధ్య సంబంధాన్ని అంచనా వేశారు. "జ్ఞాపకశక్తి వయసు పెరగడంతో తగ్గిపోవడం గుర్తించాం. ఎవరైతే ఎక్కువ హుషారుగా, పాజిటివ్ ఎఫెక్ట్‌తో ఉంటారో వారు జ్ఞాపకశక్తి కోల్పోవడం చాలా తక్కువ" అంటున్నారు క్లాడియా హాసే అనే పరిశోధకుడు.

## క్యారెట్ రసం తీసుకోవడం శీతాకాలానికి మేలు చేస్తుంది



క్యారెట్లు కూడా మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముడి క్యారెట్లు క్రమం తప్పకుండా తినడం ద్వారా లేదా దాని రసం తాగడం ద్వారా, మీరు మీ శరీరాన్ని చాలా సమస్యల నుండి కాపాడుకోవచ్చు, క్యారెట్‌లో ఎవటతిఇ షధ గుణాలు చాలా ఉన్నాయి, ఇవి మన ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అర గ్లాసు క్యారెట్ జ్యూస్‌లో బచ్చలికూర రసం వేసి ఆపై కాల్చిన జీలకర్ర, నల్ల ఉప్పు వేసి త్రాగాలి. ఇది శరీర బలహీనతను ముగుస్తుంది. క్యారట్ జ్యూస్‌తో కలిపిన నల్ల మిరియాలు తాగండి, ఇలా చేయడం ద్వారా, జలుబు-దగ్గు, జలుబు మరియు కఫ సమస్యలు నయమవుతాయి. మీకు కడుపు సమస్యలు ఉంటే, దీని కోసం క్రమం తప్పకుండా క్యారెట్ జ్యూస్‌లో నిమ్మరసం మరియు బచ్చలికూర రసం త్రాగండి, ఇది కడుపుని ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు మలబద్ధకం కూడా తొలగిపోతుంది. క్యారెట్లలో కాల్షియం పెక్టిన్ ఫైబర్, విటమిన్లు ఎ, బి మరియు సి అధికంగా ఉంటాయి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## దోసకాయ, సొరకాయలతో ఈ రోగాలు దగ్గరికీ కూడా రావు

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అందుకే ఎన్ని అటంకాలు వచ్చినా.మన ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. మనం ఆరోగ్యం బాగుంటే ఎదైనా చేయగలం. ఇవాళ కొన్ని ఆరోగ్య చిట్కాలు చూద్దాం. దోసకాయలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది.

మలబద్ధకం లేకుండా విరేచనము సాఫీగా అవాలంటే దోసకాయను తరుచు భుజించాలి. దోసగింజలను ఎండబెట్టి తింటుంటే చాలా మంచిది. ముఖ సౌందర్యానికి, చర్మ రక్షణకు, ముఖం కాంతివంతంగా వుండేందుకు దోసకాయలను చిన్నబద్దలుగా కోసి ముఖానికి, చర్మానికి రుద్దుకోవాలి.

## శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెరగాలంటే



శీతాకాలం .. ఆపై కరోనా. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండడం చాలా అవసరం. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్ ను పెంచే ఆహారం తీసుకోవాలి. తద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు మనదరి చేరవు. అయితే ఇప్పుడు మనం శీతాకాలంలో విరివిరిగా దొరికే ఎలాంటి పండ్లు తింటే ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందో తెలుసుకుందాం.

వాటిలోజామకాయ - శీతాకాలం సీజన్ లో జామకాయలు తినేందుకు ప్రతీ ఒక్కరు తింటారు. వీటిని తినడం వల్ల ఆందంతో పాటు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా మన శరీరానికి అందుతాయి. ప్రమాదకరమైన వైరస్ లతో పోరాడే గుణం ఉంది. ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు గుండె మరియు రక్తంలో షుగర్ స్థాయిల్ని నిలువరిస్తుంది.

ఆరెంజ్ - ఆరెంజ్ సిట్రస్ పండ్లు. అంటే నోటికి పుల్లగా అనిపించే పండ్లలో సీ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్ని నయం చేసుకోవచ్చు. మీకు ఇష్టం అయితే ఆరెంజ్ ను జ్యూస్ గా చేసుకొని తాగొచ్చు.

ఆపిల్ - శరీరంలో వేడిని తగ్గించి రోగ నిరోధక శక్తిని స్ట్రాంగ్ గా చేసేందుకు ఆపిల్ బాగా పనిచేస్తుంది. ఈ ఆపిల్ లో పెక్టిన్ ఫైబర్, విటమిన్ సి మరియు విటమిన్ కే సమృద్ధిగా ఉన్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఇమ్యూనిటీని పెంచేందుకు చాలా చక్కగా ఉపయోగపడుతుంది.దానిమ్మ - ఎర్రగా తియ్యగా ఉండే దానిమ్మ వైరస్ పై పోరాడుతుంది. రక్తాన్ని శుభ్రం చేయడం, కొత్తరక్తాన్ని ఉత్పత్తి చేసేందుకు దానిమ్మ బాగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. బీపీ,గుండె,బరువును తగ్గిస్తుంది



సొరకాయ జలుబు చేస్తుందని చాలమంది తినరు. కాని అది వట్టి అపోహ మాత్రమే. ఇది జలుబుతో పాటు, కఫాన్ని కూడా తగ్గిస్తుంది. సొరకాయలో బాగా చలువ చేసే గుణం కలదు. కడుపులో మంటని అతి దాహాన్ని సొరకాయ తగ్గిస్తుంది. అరికాళు ్ళ పగిలినచోట సొరకాయగుజ్జును రాసి మృదువుగా మర్దనం చేస్తే ఉపశమనం కలుగుతుంది. సొరకాయ ముక్కలను తింటే దగ్గు రాకుండా, కఫం లేకుండా చేస్తుంది. సొరకాయ గర్భస్రావాన్ని కలిగించే గుణం కలది కాబట్టి దీన్ని గర్భిణిలు తినకుండా వుండటం మంచిది.

# డిప్రెషనే డాక్టర్‌ను చేసింది!



ఎవరన్నారు పెండ్లయితే కెరీర్ లేదని.. ఎవరన్నారు కుటుంబ బాధ్యతలుంటే చదవలేరని.. మహిళలు ఏ వయసులోనైనా ఏదైనా సాధించగలరని నిరూపించారామె. సాధారణ గృహిణి స్థాయి నుంచి నిపుణులైన సైకాలజిస్టుల వరుసలో నిలిచారు. నాలుగు పదుల వయసులో తిరిగి చదువును ప్రారంభించి, వృత్తి జీవితంలో విజయాలు సాధిస్తున్నారు డాక్టర్ రాధిక నల్లాన్ ఆచార్య. ఇల్లాలి నుంచి సైకాలజిస్టుగా ఆమె ఎదిగిన తీరు ఇది... "అమ్మ కెరీర్‌కి నేను అడ్డంగా ఉన్నా. నాకిది ఇష్టం లేదు. ఆమె ఎదుగుదలకు ఆటంకం కావొద్దనే వెళ్లిపోతున్నా!" ఆత్మహత్యకు పాల్పడిన తొమ్మిదో తరగతి విద్యార్థి రాసిన లేఖ అప్పట్లో దుమారం రేపింది. కల్పకంలోని అణుపరిశోధనా సంస్థలో ఇంజినీర్లుగా పనిచేస్తున్న ఆ పిల్లవాడి తల్లిదండ్రులు బిడ్డతో సమయం వెచ్చించలేకపోయారు. కొడుకు చనిపోయాక ఆ తల్లి ఉద్యోగానికి రాజీనామా చేసింది. కానీ ఏం లాభం..! ఈ సంఘటన అప్పుడే ఒక చంటివాడికి తల్లయిన రాధిక మనసుపై తీవ్ర ప్రభావం చూపింది. అందుకే, పిల్లల కోసం ముంగిట్లోకి వచ్చిన ఉద్యోగావకాశాలను వద్దనుకున్నది. మూడేండ్ల వయసులోనే స్కూల్‌లో చేరి, 13 ఏండ్లకే పదోతరగతి పూర్తి చేసుకున్న తెలివైన విద్యార్థిని ఆమె. కానీ, డిగ్రీ పరీక్షల మధ్యలోనే పెండ్లిపీటల మీద తలొంచుకొని కూర్చున్నది. చేతికి పసుపుతాడు, మెడలో తాళిబొట్టుతో మిగిలిన పరీక్షలు రాసింది. ఇంకా ఎన్నో సాధించాలనుకుంది. తనకు నచ్చిన రంగంలో రాణించాలనుకుంది. కానీ, పిల్లల కోసం అన్నీ వద్దనుకుంది. ఆశలను, ఆశయాలను పక్కనపెట్టి సాధారణ గృహిణిగా మిగిలిపోయింది. తన భర్త సంపాదనలో కొంత పొదుపు చేస్తే తానూ సంపాదించినట్టే కదా అని సర్దిచెప్పుకొంది.

కాలచక్రం గిర్రున తిరిగింది. చూస్తుండగానే పెద్దకొడుకు ఇంజినీరింగ్‌లో చేరాడు. చిన్నోడు హైస్కూల్‌కు వచ్చేశాడు. మధ్యలోనే కరిగిపోయిన తన కలను మళ్లీ నిజం చేసుకునే తరుణం వచ్చేసిందనుకుంది రాధిక. అప్పుడప్పుడే దూరవిద్య అందరికీ దగ్గరవుతున్నది. తనకోసమే ఈ అవకాశం తలుపు తట్టిందని భావించింది రాధిక. డిస్టెన్స్‌లో ఎంఏ తెలుగు చేసింది. అధ్యాపకురాలిగా కొత్త జీవితం ప్రారంభించాలనుకుంది. అంతలోనే సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి అయిన రాధిక భర్తకు ముంబయికి బదిలీ అయింది. పట్టాలు ఎక్కక ముందే ఆమె కెరీర్ ట్రాక్ తప్పింది. ముంబయిలో సంసారం. జీవితంలో కొన్ని సమస్యలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాయి. రాధిక మనసు కకావికలమైంది. ఏదో నమ్మకం ఆమెను నిలబెడుతూ వచ్చింది. మానసిక ఆందోళనను అధిగమించడానికి మ్యాగజైన్లు తిరగేయడం వ్యాపకంగా చేసుకుంది. అందులో సైకాలజీ వ్యాసాలు ఆకర్షించాయి. కానీ, ఎన్ని వ్యాసాలు చదివినా.. తన సమస్యకు పరిష్కారం దొరకలేదు. సైకాలజిస్ట్‌ను కలిస్తే ప్రయోజనం ఉంటుందనుకుంది. అదీ చేసింది. అయినా ఫలితం లభించలేదు. అప్పుడే తనెందుకు సైకాలజీ చదవకూడదు? అనుకుంది రాధిక. అనుకున్నదే తడవుగా సైకాలజీ డిగ్రీలో చేరింది.

చిన్నప్పటి నుంచీ రాధిక చదువంతా సాగింది తెలుగు మీడియంలో! అసలే అర్థం కాని సైకాలజీ, అందులోనూ ఆంగ్లం. తన వల్ల కాదేమో అనిపించింది. ఎదిగిన పిల్లల ముందు చులకన అయిపోతానేమోనని దిగులు. వాళ్లకు రోల్‌మోడల్‌గా ఉండాలంటే కష్టపడాలని నిర్ణయించుకుంది. తల్లికి అండగా నిలిచారు పిల్లలు. చిన్నప్పుడు తమను చదివించినట్టు.. తల్లికి చదువు చెప్పారు. 'అదే సమయంలో మావారికి హైదరాబాద్‌కు బదిలీ అయింది. నా కెరీర్‌లో ఊహించని మలుపు. నా కెరీర్‌ను మలచుకోవడం కోసం ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ నిరంజన్ రెడ్డి గారిని కలిశాను. ఆయన సలహా మీదట ఎంఫిల్, ఆపై క్లినికల్ సైకాలజీలో డిప్లొమో చేశాను. ఆయన దగ్గరే ఇంటర్న్‌షిప్ చేశాను. 'ఒక సైకాలజిస్ట్‌గా ఇలా ఉన్నానంటే కారణం ఆయనే' అంటుంది డాక్టర్ రాధిక.

కుటుంబం, పిల్లలు, వారి పెండ్లిళు ్ల.. ఇలా బాధ్యతల నడుమ సాగాల్సిన నడి వయసులో ఆమె చదువు విజయవంతంగా పూర్తి చేసింది. '40 ఏండ్ల వయసులో ఏం చదువుతాంలే అనుకోవడం తప్పు. చదువుకూ, కెరీర్‌కూ వయసు ఎప్పుడూ అడ్డంకి కాదు. కుటుంబ సహకారం, మనలో ఆసక్తి ఉండాలే గానీ ఏ వయసులో అయినా విజయాలు సాధించవచ్చు' అంటుందామె. ఆమె సైకాలజీ కోర్సులో చేరేనాటికే పెద్దబ్బాయి సెటిలయ్యాడు. ఏ పిల్లల కోసమైతే తన కెరీర్‌ను పణంగా పెట్టిందో ఆ పిల్లల సహకారంతోనే తన చదువును పూర్తి చేసుకుంది. 'ఇంగ్లిష్ విషయంలో మా వారి నుంచి, పిల్లల నుంచి సపోర్టు దొరికింది. ఇంటి పనుల్లో కూడా సాయం చేసేవాళ్లు. కాలేజీ వర్క్, అసైన్‌మెంట్స్, ప్రెజెంటేషన్లు.. అన్నిటికీ పిల్లల సాయమే. అందుకే లేటు వయసు చదువులో సమస్యల కన్నా సదుపాయాలే ఎక్కువ లభించాయి' అని చెప్పుకొచ్చింది రాధిక. డాక్టర్ నిరంజన్ రెడ్డి, డాక్టర్ రఘురామి రెడ్డి వంటి వారి దగ్గర శిష్యరికంతో సైకాలజిస్ట్‌గా రూపాంతరం చెందింది రాధిక. కెరీర్ అంటే కుటుంబాన్ని డిస్ట్రబ్ చేసుకోవడం కాదు, కుటుంబాన్ని చూసుకుంటూ కూడా కెరీర్‌లో ఎదగొచ్చు అని నిరూపించింది రాధిక. 'వయసు పైబడిన తర్వాత కూడా ఎందరో ఎన్నో సాధించారు. ఆన్‌లైన్ కోర్సులు వచ్చాయి. ఇంట్లో ఉండే కెరీర్‌ను మలచుకోగలిగే అవకాశాలున్నాయి. బిజినెస్ కూడా ఇంట్లో కూర్చుని చేయవచ్చు. పెండ్లి కాగానే ఇక అంతా అయిపోయింది. నేనేమీ చేయలేను అనుకోవద్దు. ఇష్టంగా కష్టపడితే ఏదైనా సాధ్యమే' అని చెబుతుంది రాధిక. ఇది చెప్పినంత తేలికేం కాదు. ఈ ప్రయత్నంలో తరచూ సమస్యలు పలకరిస్తూ ఉంటాయి. సమస్యలు వస్తేనే కదా, వాటిని అధిగమించడం తెలుస్తుందనేది ఆమె భావన. ఒక సైకాలజిస్ట్‌గా ఎందరి జీవితాలనో తీర్చిదిద్దారు రాధిక. నిరాశలో కూరుకుపోయిన ఎందరికో ఆశాజ్యోతి చూపించింది. బతుకుపై నమ్మకాన్ని కలిగించింది. తన జీవితాన్నే ఉదాహరణగా చెప్పి వెన్నుతట్టి ప్రోత్సహించింది. "నాకే ఎందుకొచ్చిందీ సమస్య' అన్న ఆలోచన నుంచి బయటపడాలి. పరిస్థితులనో, మనుషులనో నిందించవద్దు. ఆలోచనా విధానం, నమ్మకాలు, దృష్టికోణం అనేవే ముఖ్యమైనవి. వాటిని మార్చుకోవాలి. రియాలిటీకి దగ్గరగా ఆలోచన ఉండాలి. మనలో ప్రతి ఒక్కరికీ సమస్యను పరిష్కరించగలిగే సత్తా ఉంటుంది. కాని భావోద్వేగాలు ఆ సామర్థ్యాన్ని కప్పేస్తాయి. వాటి తెర తొలగిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధ్యం కాకపోతే నిపుణులను కలవడానికి వెనుకంజ వేయవద్దు' అని చెబుతుంది డాక్టర్ రాధిక నల్లాన్ ఆచార్య.

సైకాలజిస్ట్ కావాలనుకున్న తన లక్ష్యం నెరవేరింది. ఆ చదువు ఆమె ఆలోచనా వైఖరిని, భావోద్వేగాలను, వ్యక్తిత్వాన్నీ మార్చేసింది. అంతకు ముందు తనకే ఎందుకు ఇలా అవుతున్నది? సమస్యలన్నీ తననే చుట్టుకుంటున్నాయనే భావనలో ఉండేది రాధిక. తనను తాను ఎప్పుడూ ఒక బాధితురాలిగా ఊహించుకునేది. తన జీవితాన్ని తీర్చిదిద్దుకోలేకపోతున్నానే అని అనుక్షణం ఒత్తిడికి గురయ్యేది. 'నా పరిస్థితులను మార్చుకోవడానికే ఈ రంగంలోకి వచ్చాను కాబట్టి నేర్చుకుంటున్న ప్రతిదీ నా లోపాలను అధిగమించడం కోసం ఉపయోగించాను. మన జీవితంలో కొన్ని అవాస్తవిక అంచనాలుంటాయి. అవన్నీ నిజం కావని అర్థం చేసుకున్నాను. ఇందుకు దృష్టికోణం మారాలి. ఆ తరువాత జీవితాన్ని మెరుగుపర్చుకోవడం పెద్ద కష్టమేమీ కాద'ని రాధిక అభిప్రాయపడుతుంది. ఎందరి జీవితాలనో తన నోటి మాటతో తీర్చిదిద్దిన ఆమె మాత్రం ఎవరి జీవితంలోని సమస్యలకు వాళ్లే పరిష్కారం వెతుక్కోవాలని చెబుతారు. సైకాలజిస్ట్‌లు ఆ వెతుక్కునే సామర్థ్యాన్ని పెంచుతారంతే అని చెబుతుంది.


# మాతృమందిరంలో నవతార!



ఆడబిడ్డకు తల్లిగా ఉండాలనేది ఆమె చిరకాల కోరిక. స్వయంగా బిడ్డను కనే పరిస్థితి లేకపోవడంతో దత్తత కోసం ఎంతో ప్రయత్నించారు.మూడేళ్ళ తరువాత ఆ నిరీక్షణ ఫలించింది. ఆమె ఇంట్లో ఒక 'తార' మెరిసింది.కిందటి ఏడాది 'సాహో' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ప్రసిద్ధ బాలీవుడ్ నటి మందిరాబేడీ (48) మాతృత్వం గురించీ, దత్తత కోసం పడిన ప్రయాస గురించీ ఏమంటున్నారంటే... "నా జీవితంలో ఇప్పటివరకూ జరిగిన అత్యద్భుతం, నాకు అన్నిటికన్నా ఆనందాన్నిచ్చిన అనుభవం... మాతృత్వం. పెళ్ళయిన పన్నెండేళ్ళ తరువాత, ముప్ఫై తొమ్మిదేళ్ళ వయసులో తొలిసారి తల్లిని అయ్యాను. ఈ ఆలస్యానికి కారణం వృత్తి జీవితంలో, దాని వల్ల కుటుంబ జీవితంలో తలెత్తిన ఒడుదొడుకులు. నిజానికి అప్పట్లో గర్భం ధరించడం అంటేనే నాకు భయంగా ఉండేది. ఎందుకంటే సినిమాలతో, టీవీ కార్యక్రమాలతో చాలా బిజీగా ఉండేదాన్ని. గర్భిణినైతే నా కెరీర్ ముగిసిపోతుందేమోనని భయపడ్డాను కూడా! నా భర్త రాజ్ కౌశల్‌కి పిల్లలంటే ఇష్టం. ఈ విషయంలో మా మధ్య తీవ్రమైన చర్చలు కూడా జరిగేవి.మా అబ్బాయి వీర్ పుట్టాక మరో బిడ్డ కావాలనిపించింది. ఆడపిల్లలంటే నాకు చాలా ఇష్టం. అయితే నా వయసు కారణంగానూ, వృత్తి పరమైన ఒత్తిళ్ళ వల్లా మరో బిడ్డను కనే పరిస్థితులు లేవు. మరోవైపు మా అబ్బాయి తనకో చెల్లి కావాలని మారాం చెయ్యడం మొదలు పెట్టాడు. అందుకే ఒక అమ్మాయిని దత్తత తీసుకోవాలనుకున్నాం. అయితే అది అంత సులువుగా జరగలేదు. అధికారికంగా దత్తత తీసుకోవడానికి సెంట్రల్ అడాప్టేషన్ రిసోర్స్ అథారిటీ (సిఎఆర్ఎ)ని మూడేళ్ళ కిందట సంప్రతించాం. మాకు ఒక అమ్మాయి దత్తత కోసం కావాలని దరఖాస్తు చేసుకున్నాం. ఆ సంస్థ వాళ్ళు మా ఇద్దరి వివరాలూ తెలుసుకున్నారు. నాకూ, నా భర్తకూ నలభై అయిదేళ్ళు దాటాయి. మా అబ్బాయి అయిదేళ్ళ పిల్లాడు. కాబట్టి నిబంధనల ప్రకారం ఒక నిర్దిష్టమైన వయసున్న బిడ్డను మాత్రమే మేము దత్తత తీసుకోగలం. దాంతో ఆ ప్రక్రియ ఆలస్యమయింది. ఈ మూడేళ్ళలో వేం ఆ సంస్థ ప్రతినిధులతో చాలా సార్లు మాట్లాడాం. రెండున్నర ఏళ్ళ నుంచీ నాలుగేళ్ళ మధ్య వయసున్న అమ్మాయి కావాలని కోరాం. మూడు రాష్ట్రాలను సూచిస్తూ, వాటిలో ఏ ప్రాంతానికి చెందిన ఆడబిడ్డనైనా దత్తత చేసుకుంటామని చెప్పాం. కాలం గడిచిపోతోంది, కానీ ఫలితం మాత్రం కనిపించలేదు.

ఆరు నెలల క్రితం దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించాక, ఇంటికే పరిమితమైనప్పుడు మా అబ్బాయి వీర్ నుంచి మరింత ఒత్తిడి ఎక్కువైంది. దాంతో మా దరఖాస్తు ఏమయిందని మరోసారి అధికారులను అడిగాం. ఈ సారి కదలిక వచ్చింది. మా ఆకాంక్షలకు తగిన అమ్మాయి ఉందని చెప్పారు. ఆమెతో వీడియో కాల్స్ మాట్లాడాం. మా వివరాలు చెప్పాం. తరువాత మళ్ళీ వీడియోకాల్ చేసినప్పుడు, "మీరెప్పుడు వస్తారు? అని అడిగింది. అధికారిక లాంఛనాలన్నీ పూర్తి చేసుకున్నాక, జూలై 28న మా కుటుంబంలోకి ఆమెను ఆహ్వానించాం. అయితే చట్టబద్ధంగా ఆమె మా బిడ్డ అయ్యే వరకూ దీన్ని బహిరంగపరచలేదు. అన్నట్టు, మేము దత్తత చేసుకున్న అమ్మాయికి 'తార' అని పేరు పెట్టాలని ఎప్పుడో నిర్ణయించుకున్నాం. తార ఇప్పుడు మాతో చాలా సంతోషంగా ఉంది. ఆమె అల్లరి చేస్తుంది, సరదాగా ఉంటుంది. అలాగని ఎదుటివారిని ఇబ్బంది పెట్టదు. మా అబ్బాయిని 'వీరూ భయ్యా!' అని పిలుస్తుంది. ఇక, వీరూ కూడా చెల్లెల్ని క్షణం వదిలిపెట్టడం లేదు. ఆన్‌లైన్ క్లాసుల సందర్భంగా, ఆమెను తన తరగతిలో అందరికీ పరిచయం చేశాడు. నేనిప్పుడు తారకు పాఠాలు చెప్పడంలో తీరిక లేకుండా ఉన్నాను. బడులు తెరవగానే ఆమె కూడా తరగతులకు వెళ్తుంది. తల్లి ప్రేమకు ఎలాంటి షరతులూ ఉండవు. మా అబ్బాయిని నేను పెంచుతున్నప్పుడు అతని విషయంలో నేను పడుతున్న తపన నా తల్లితండ్రులు కూడా నా విషయంలో పడి ఉంటారని అర్థం చేసుకున్నాను. వారిపట్ల నా ప్రేమ, గౌరవం మరింత పెరిగాయి. తార మా ఇంట్లోకి వచ్చాక ఈ సరికొత్త అమ్మతనాన్ని బాగా ఆస్వాదిస్తున్నాను. ఆమె మా జీవితాల్లో నక్షత్రంలా కాంతిని నింపుతుందనే నమ్మకం ఉంది నాకు."

# కేదార్‌నాథ్ ఆలయం నేటి నుంచి బంద్



కేదార్‌నాథ్ ధామ్ ఆలయ తలుపులు రేపు మూసివేయనున్నారు. అయితే శీతాకాలం వస్తున్న నేపథ్యంలో తగిన ఆచారాలతో బంద్ చేస్తారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు భూకుంత్ భైరవనాథుని ఆశీస్సులు అందుకుంటారు. శతాబ్దాలుగా అనుసరిస్తున్న కేదార్‌నాథ్ ధామ్ తలుపులు మూసే ముందు ప్రత్యేక పూజలు చేస్తారు. భాయ్ దూజ్ పండుగ సోదర సోదరీమణుల మధ్య పవిత్ర సంబంధాన్ని సూచిస్తుంది. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల నుదుటిపై తిలకం దీద్ది వారి దీర్ఘాయువు, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు.

**కారణమిదే..**

శీతాకాలం కారణంగా నిబంధనల ప్రకారం లార్డ్ కేదార్‌నాథ్ ద్వారపాలకుడైన భుకుంత్ భైరవనాథ్ ఆలయ తలుపులు ఆరు నెలల పాటు మూసివేస్తారు. శనివారం ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో కేదార్‌బాబా పంచముఖి డోలీని ప్రతిష్ఠించనున్నారు. తదుపరి ఆరు నెలల పాటు, ఉఖిమఠ్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో భోలే బాబా ఆరాధన, దర్శనం జరుగుతాయి. అదే సమయంలో బద్రీ-కేదార్ ఆలయ కమిటీ ఆలయ తలుపులు మూసివేయడానికి సన్నాహాలు ప్రారంభించింది.

**భాయ్ దూజ్ పండుగ**

క్యాలెండర్ ఆధారంగా ఈ సంవత్సరం భాయ్ దూజ్ పండుగను నవంబర్ 3, 2024 ఆదివారం జరుపుకుంటారు. పౌరాణిక విశ్వాసాల ప్రకారం భాయ్ దూజ్‌ని యమ ద్వితీయ అని కూడా అంటారు. ఈ రోజు యమరాజ్ తన సోదరి యమునాజీని కలవడానికి వచ్చారని చెబుతుంటారు. అప్పటి నుంచి ఈ పండుగను భాయ్ దూజ్‌గా జరుపుకుంటారు.

ఈ శుభ సమయంలో తిలకం పెట్టడం సోదరులకు అదృష్టాన్ని తెస్తుందని అక్కడి ప్రజలు నమ్ముతారు. భాయ్ దూజ్‌లో తిలకం వేయడానికి అనువైన సమయం నవంబర్ 3న ఆదివారం. బ్రహ్మ ముహూర్తం ఉదయం 4:51 నుంచి 5:43 వరకు, మధ్యాహ్నం ముహూర్తం: మధ్యాహ్నం 1:10 నుంచి 3:22 వరకు, విజయ ముహూర్తం: మధ్యాహ్నం 1:54 నుంచి 1:54 వరకు, తిలకం ప్రధాన శుభ సమయం: మధ్యాహ్నం 1:16 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు. ఇందులో సోదరీమణులు తమ సోదరులకు తిలకాన్ని వేయవచ్చు.

ప్రత్యేక పూజలు

కేదార్‌నాథ్ ఆలయ పూజారి శివశంకర్ లింగ్‌తో పాటు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ, తీర్థ పురోహిత్ సమాజ్, పంచపాండ కమిటీ అధికారులు ఇప్పటికే భైరవనాథ్ ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత భుకుంత్ భైరవనాథ్ జలాభిషేకం తరువాత, అన్నదానం, ప్రార్థనలు సమర్పించి హవన యాగం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నవంబరు 1న బాబా కేదార్‌నాథ్ ధామ్‌లో లక్ష్మీ పూజలతో పాటు దీపావళి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసారి కేదార్‌నాథ్ ధామ్‌కు చేరుకున్న యాత్రికుల సంఖ్య 15.5 లక్షలు దాటింది. ఈ రోజుల్లో దర్శనం కోసం ప్రతిరోజూ సుమారు 19 నుండి 20 వేల మంది భక్తులు కేదార్‌నాథ్ ధామ్ చేరుకున్నారు.

## ఈ అభ్యర్థులను ఒప్పించేందుకు నేతల తంటాలు..

# మహారాష్ట్ర ఎన్నికల్లో టెన్షన్





మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ఇటీవల ముగిసింది. ఇప్పుడు ప్రచారం ఊపందుకున్నప్పటికీ బరిలో ఉన్న రెబల్ అభ్యర్థులు మాత్రం ప్రధాన పార్టీల్లో టెన్షన్ పెంచుతున్నారు. అది అధికార మహాయుతి లేదా ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి అయినా కావచ్చు. అయితే తిరుగుబాటు బాటలో ఉన్న వారిలో దాదాపు 50 మంది అభ్యర్థులు ఉండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 4 చివరి తేదీగా ఉన్న నేపథ్యంలో వారిని ఒప్పించడానికి ఇప్పుడు ప్రధాన పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.

**రంగంలోకి సీఎం**

వీటన్నింటిలో అంధేరి ఈస్ట్ సీటుపైనే ఎక్కువగా చర్చ జరుగుతోంది. మాజీ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ప్రదీప్ శర్మ భార్య స్వీకృతి శర్మ శివసేనలో తిరుగుబాటు చేశారు. తనకు టిక్కెట్ ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంధేరీ ఈస్ట్ నుంచి శర్మ నామినేషన్ దాఖలు చేశారు. చివరి క్షణంలో షిండే ఇక్కడి నుంచి బీజేపీ నేత ముర్జీ పటేల్‌ను రంగంలోకి దించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రమంలో షిండే వర్గం వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆమె అంగీకరించడానికి సిద్ధంగా లేరని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**డిప్యూటీ సీఎం కూడా**

బీజేపీకి చెందిన దాదాపు 10 మంది అభ్యర్థులు తిరుగుబాటు చేసి షిండే వర్గానికి చెందిన శివసేన అభ్యర్థిపై నామినేషన్ దాఖలు చేశారు. రాయ్‌గఢ్‌లోని కర్జాత్, బుల్దానా, ముంబై సబర్బ్‌లోని బోరివాలి, అలీబాగ్ మరియు జల్నా వంటి సీట్లు చేర్చబడ్డాయి. ఈ సీట్లన్నింటిపైనా నామినేషన్లు దాఖలు చేసిన మిగిలిన బీజేపీ నేతలను ఒప్పించే పనిలో పార్టీ హైకమాండ్ బిజీగా ఉంది. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా రెబల్ నేతలను ఒప్పించే పనిలో ఉన్నారని చెబుతున్నారు.

**అజిత్ పవార్ గ్రూప్ పరిస్థితి**

అజిత్ పవార్ గ్రూపు ఎన్‌సీపీ పరిస్థితి కూడా అలాగే ఉంది. నాసిక్‌లోని నంద్‌గావ్ స్థానం నుంచి ఆ పార్టీ తిరుగుబాటు అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. ఇది కాకుండా బీజేపీ అభ్యర్థులు ఎన్‌సీపీ అభ్యర్థులను ఓడించిన 9 స్థానాలు ఉన్నాయి. తిరుగుబాటు చేసిన శివసేన నాయకులు తమ నామినేషన్‌లను దాఖలు చేశారు. ఈ క్రమంలోనే మహాకూటమిలో చేరిన పార్టీల నేతలు రాష్ట్ర హైకమాండ్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తిరుగుబాటుదారులను నిలిపివేసి నామినేషన్ ఉపసంహరించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

**మహావికాస్ అఘాడి**

రాష్ట్రంలోని మహావికాస్ అఘాడీ కూడా తిరుగుబాటు నేతలకు తాకలేదు. కూటమి భాగస్వామ్య పక్షాల అభ్యర్థులకు వ్యతిరేకంగా నలుగురు తిరుగుబాటు కాంగ్రెస్ నేతలు హెచ్చరికలు జారీ చేశారు. ఇందులో థానేలోని కోప్రి పచ్చడి సీటు, ముంబైలోని బైకుల్, నాగ్‌పూర్‌లోని రామ్‌టెక్ సీటు ఉన్నాయి. ప్రస్తుతం రెబల్ నేతలకు నచ్చజెప్పేందుకు ఆ పార్టీ శ్రేణులు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన శివసేన తిరుగుబాటు నేత మన్‌ఖుర్ద్ శివాజీ నగర్ సీటుపై నామినేషన్ దాఖలు చేయడం ద్వారా టెన్షన్‌లో ఉంచారు. వెర్సోవా, బుల్దానా స్థానాల్లో కూడా తిరుగుబాటు నేత కూటమికి కొత్త సవాల్ విసిరారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఓటింగ్ జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు ప్రకటించనున్నారు.

## హిందూ కెనడియన్లు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలి

భారత సంతతికి చెందిన కెనడా ఎంపీ చంద్ర ఆర్య కెనడా పార్లమెంట్ వెలుపల 'ఓం' గుర్తు కలిగిన కాషాయ జెండాను ఎగురవేశారు. నవంబర్ నెలలో హిందూ హెరిటేజ్ మాసాన్ని పురస్కరించుకొని ఆయన హిందూ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో హిందూ కెనడియన్లు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కెనడా రాజకీయ రంగంలో మన ప్రాతినిధ్యం చెప్పుకోదగినంతగా లేదన్నారు. 2022 నుండి హిందూ వారసత్వ మాసంలో చంద్ర ఆర్య హిందూ జెండాను ఎగురవేయడం ఇది మూడోసారి. కెనడాలో హిందూ వారసత్వ మాసాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తుంటారు. హిందూ మతానికి సంబంధించిన సాంస్కృతిక, మేధోపరమైన, ఆధ్యాత్మిక వారసత్వం గురించి తెలియజేసే ఉద్దేశంలో భాగంగా దీనిని జరుపుకుంటారు. జెండా ఎగురవేసిన సందర్భంగా చంద్ర ఆర్య ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. హిందూ హెరిటేజ్ మాసం ప్రారంభానికి గుర్తుగా పార్లమెంట్ వెలుపల జెండాను ఎగురవేశామని పేర్కొన్నారు. 2022లో దీనిని ఎగురవేసినప్పుడు చెప్పిన విషయాన్నే మరోసారి ప్రస్తావిస్తున్నానని... ఇక్కడ హిందువుల శకం ప్రారంభమైందని తెలిపారు. కెనడాలో విద్యావంతులైన, విజయవంతమైన కమ్యూనిటీల్లో మనది ఒకటి అని పేర్కొన్నారు. ఇక్కడి సమాజం, ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతున్నామని తెలిపారు. మిగిలిన రంగాల్లో మన ప్రాతినిధ్యం మెరుగ్గా ఉన్నప్పటికీ... రాజకీయంగా మాత్రం ఆశించిన స్థాయిలో లేకుండా పోయామని పేర్కొన్నారు. అందుకే ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమైన రాజకీయంలో ఇక్కడి హిందువులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## కాళీ నిమజ్జనం ఊరేగింపుపై

# రాళ్ల వర్షం, తీవ్ర ఉద్రిక్తత



**కోల్‌కతా:** హిందువుల పండుగల్లో అగంతకులు రాళ్లు రువ్వడం, ఉద్రిక్తలు చెలరేగడం వంటి ఘటనలు పునరావృత మవుతున్నాయి. కోల్‌కతాలోని రాజ్‌బజార్ ప్రాంతంలో కాళీ విగ్రహ నిమజ్జనం సందర్భంగా జరిగిన ఊరేగింపు ఉద్రిక్తతలకు దారితీసింది. ఊరేగింపుపై అగంతకులు రాళ్లు రువ్వడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. దీంతో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను రంగంలోకి దింపారు. అయితే, రాళ్లురువ్వారంటూ వస్తున్న వార్తలను కోల్‌కతా పోలీసులు ఒక ప్రకటనలో ఖండించారు. ఎలాంటి లక్షిత దాడులు జరగలేదని, కేవలం పార్కింగ్ విషయంలో ఘర్షణ తలెత్తినట్టు తెలిపింది. శాంతి భద్రతలపై గట్టి నిఘా ఉంచామని పేర్కొంది.


**మమత రాజీనామా చేయాలి: బీజేపీ**

కాళీ మాత నిమ్మజం ఊరేగింపుపై దాడులకు దిగిన దుండగులపై మమతా బెనర్జీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని బీజేపీ తప్పుపట్టింది. తక్షణం చర్చలు తీసుకోవాలని, లేదంటే సీఎం రాజీనామా చేయాలని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ డిమాండ్ చేశారు. హిందువులను ఉద్దేశపూర్వకంగానే టార్గెట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

**కోల్‌కతా పోలీసులు ఫెయిల్ : సువేందు**

కాగా, రాష్ట్ర ప్రభుత్వ బుజ్జగింపు రాజకీయాల వల్లే హిందూ పండుగలపై దాడులు జరుగుతున్నాయంటూ బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మండిపడ్డారు. భక్తులపై దాడుల నుంచి రక్షణ కల్పించడంలో కోల్‌కతా పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. బెంగాల్‌లో పదేపదే హిందువుల పండుగలపై దాడులు జరుగుతున్నాయని, వీటిని నిరోధించడంలో విఫలమవుతున్న పోలీసులు ఆ బాధ్యతను సీఆర్‌పీఎఫ్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం



జమ్ము కశ్మీర్‌లో ఇటీవలే వరుస ఉగ్రదాడి ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. జమ్ము కశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడులు దురదృష్టకరమని అన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి భద్రతా లోపం లేదని.. ఉగ్రవాదులకు భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో విలేకరులతో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. 'జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం. ఇది భద్రతా లోపాల సమస్య కాదు. గతంతో పోలిస్తే దాడులు తగ్గాయి. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఉగ్రదాడులను ధీటుగా ఎదుర్కొంటున్నాం. ఇప్పటికే ఎంతో మంది ఉగ్రవాదులను మట్టుపెట్టాం. జమ్ము కశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కాగా, జమ్ము కశ్మీర్‌లో శుక్రవారం నుంచి మూడు మూడు ఎన్ కౌంటర్లు జరిగాయి. శ్రీనగర్‌లోని ఖన్యార్, బందిపొరాలోని పన్నెర్, అనంత్‌నాగ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుపెట్టాయి. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఆపరేషన్ కొనసాగుతోంది.

## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ




హమాస్‌ను ఇజ్రాయెల్ దెబ్బ మీద దెబ్బ కొడుతోంది. ఇప్పటికే ఆ సంస్థ చీఫ్ యహ్యా సిన్వర్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ తాజాగా ఆ సంస్థ పొలిటికల్ బ్యూరో చీఫ్‌ను కూడా హతమార్చింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హమాస్ సీనియర్ అధికారి అయిన ఇజ్ అల్-దిన్ కసబ్‌ను వైమానిక దాడుల్లో హతమార్చినట్టు తెలిపింది. హమాస్ పొలిటికల్ బ్యూరోలో అతడు కీలకంగా ఉన్నట్టు పేర్కొంది. ఐడీఎఫ్ ఇంటెలిజెన్స్, ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీ సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు వివరించింది. ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడులు అమలు పరిచేందుకు అతడికి అధికారం ఉందని తెలిపింది. కసబ్ సహాయకుడు అయ్‌మన్ అయేష్ కూడా దాడుల్లో హతమైనట్టు ఐడీఎఫ్ పేర్కొంది. హమాస్ కూడా కసబ్ మృతిని ధ్రువీకరించింది. ఆయనతోపాటు మరో అధికారి కూడా మరణించినట్టు తెలిపింది. వారు ప్రయాణిస్తున్న కారుపై ఇజ్రాయెల్ దాడి చేసిందని పేర్కొంది. అయితే, ఇజ్రాయెల్ చెబుతున్నట్టు అతడు హమాస్‌లో అత్యధిక ర్యాంకులో లేడని, కసబ్ స్థానిక గ్రూపు అధికారి మాత్రమేనని వివరించింది. మరోవైపు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడిలో 45 మంది మృతి చెందారు.

## ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలి: శరద్ పవార్



**ముంబై:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులను చంపకూడదన్న ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలపై మహారాష్ట్రకు చెందిన ఎన్సీపీ-ఎస్పీ చీఫ్ శరద్ పవార్ స్పందించారు. ఆయన చిత్తశుద్ధి, నిజాయితీపై తనకు ఎలాంటి సందేహం లేదని తెలిపారు. ఫరూక్ అబ్దుల్లా ప్రకటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. శనివారం బారామతిలో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. 'జమ్ముకశ్మీర్‌లో అత్యున్నత వ్యక్తి ఫరూక్ అబ్దుల్లా. జీవితమంతా జమ్ముకశ్మీర్ ప్రజలకు సేవ చేశారు. ఆయన చిత్తశుద్ధి, నిజాయితీపై నాకు ఎలాంటి సందేహం లేదు. అలాంటి నాయకుడు ఏదైనా ప్రకటన చేస్తే, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా హోం మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించాలి. ఆ పరిస్థితిని ఎలా పరిష్కరించవచ్చన్న దానిపై కసరత్తు చేయాలి' అని అన్నారు. మరోవైపు ఫరూక్ అబ్దుల్లాపై బీజేపీ నేత రవీందర్ రైనా మండిపడ్డారు. ఈ ఉగ్రవాదం పాకిస్థాన్ నుంచి వస్తోందని ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. 'ఈ ఉగ్రవాదం పాకిస్థాన్ నుంచి వస్తోందని ఫరూక్ అబ్దుల్లాకు తెలుసు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఇందులో దర్యాప్తు చేయడానికి ఏముంది? జమ్ముకశ్మీర్‌లో జరుగుతున్న ఉగ్రవాద దాడులతో పాకిస్థాన్‌కు, ఉగ్రవాద సంస్థలకు ప్రమేయం ఉందని ఆయనకు తెలుసు. మన సైన్యం, పోలీసులు, భద్రతా బలగాలకు మనమంతా మద్దతివ్వాలి. మానవత్వపు శత్రువులైన ఇలాంటి వారిపై ఐక్యంగా పోరాడాలి' అని అన్నారు.

## ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్



**అనంతనాగ్:** ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా అనంతనాగ్‌లోని లార్నూ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు శనివారంనాడు మట్టుబెట్టాయి. అనంతనాగ్ ఆర్మీ జవాన్ హిలాల్ అహ్మద్ భట్ హత్య ఘటనలో ఈ ఇద్దరు ఉగ్రవాదులకు ప్రమేయం ఉన్నట్టు గుర్తించారు. భట్ గత అక్టోబర్ మొదటి వారంలో అపహరణకు గరయ్యాడు. ఆ తర్వాత బుల్లెట్లతో ఛిద్రమైన అతని మృతదేహాన్ని బలగాలు కనుగొన్నాయి. కాగా, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు ఇండియన్ ఆర్మీ ధ్రువీకరించింది. హల్కాన్ గలిలో ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం చేశాయని, ఇది గమనించిన ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో బలగాలు తీవ్రంగా ప్రతిఘటించాయని తెలిపింది. ఇద్దరు ఉగ్రవాదులను సమర్థవంతంగా మన బలగాలు మట్టుబెట్టాయని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వివరించింది. కాల్పుల్లో హతమైన ఉగ్రవాదుల్లో ఒకరిని విదేశీయుడిగా, ఒకరిని స్థానికుడిగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయనే దానిని ఇంకా నిర్ధారించాల్సి ఉందని చెప్పారు.

**శ్రీనగర్‌లో మరో ఎన్‌కౌంటర్.. 30 నెలల తర్వాత**

అనంతనాగ్‌లో ఎన్‌కౌంటర్ జరిగిన గంట తరువాత శ్రీనగర్ సిటీలోనూ అదే తరహా ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బలగాల ఉచ్చులో ఇద్దరు ఉగ్రవాదులు చిక్కుకున్నట్టు తాజా సమాచారం. శ్రీనగర్‌లో గత 30 నెలల తర్వాత ఎన్‌కౌంటర్ ఘటన చోటుచేసుకోడవం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2022 ఏప్రిల్‌లో బిషంబర్ నగర్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు మట్టుబెట్టాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.